ప్రజాశక్తి

శుక్రవారం 28 జులై 2023 | 5 | అనంతపురం





విలేకరులతో మాట్లాడుతున్న ఎస్.ఎ.కోరి

వచ్చే ఏడాది సొంత ప్రాంగణంలోకి..

మరిన్ని పీజీ కోర్సులు పెంచుతాం
కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఎస్.ఎ.కోరి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వచ్చే ఏడాది సొంత ప్రాంగణంలోకి క్యాంపస్ మారుస్తామని కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఎస్.ఎ.కోరి పేర్కొన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. క్యాంపస్ ప్రస్తుతం జెఎన్‌టియు ఇంక్యూబేషన్ కేంద్రంలో నడుస్తున్నట్టు తెలిపారు. దీన్ని జంతలూరులో వద్దనున్న సొంత ప్రాంగణంలోకి వచ్చే ఏడాది మారే అవకాశమున్నట్టు తెలిపారు. ఇప్పటికే నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. దశల వారీగా పరిపాలనా భవనం, హాస్టళ్లు, లైబ్రరీ వంటివన్నీ వచ్చేస్తాయని చెప్పారు. దీంతోపాటు యుజి, పీజీ కోర్సుల సంఖ్య కూడా క్రమంగా పెంచుతూపోతామన్నారు. అంతరిక్ష పరిశోధనలకు సంబంధించి ఇస్రోతోనూ అనుసంధానం చేయబడి ఉన్నట్టు తెలిపారు. యూనివర్శిటీలో ఈ ఏడాది యూజి, పీజీ కోర్సుల్లో 385 సీట్లకుగానూ 2.20 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్టు చెప్పారు. ఇప్పటికే 21 రాష్ట్రాల నుంచి 600 మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం అనుగుణంగా విద్యాబోధనను తీసుకొస్తున్నట్టు పేర్కొన్నారు. కేంద్రీయ విద్యాలయం ప్రన్సిపాల్ కరీంఖాన్ మాట్లాడుతూ 1997లో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 25 సంవత్సరాలు పూర్తవుతోందన్నారు. ఎన్ఇపి విధానంలో ఇక్కడ కూడా విద్యా బోధన కొనసాగిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం డీన్ ఆచార్య రామిరెడ్డి, కేంద్రీయ విద్యాలయం రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అదును దాటాక పదును

◆జిల్లా వ్యాప్తంగా మోస్తరు వర్షం ◆వేరుశనగ సాగుపై రైతుల్లో డోలాయమానం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వేరుశనగ పంట సాగుకు అదును దాటక పదునైంది. అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా జిల్లాలో వర్షాలు పడ్డాయి. బుధ,గురువారాలు రెండు రోజులూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడ్డాయి. భారీ వర్షాలు పడకపోయినా, మోస్తరు వర్షపాతం నమోదయింది. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 1.4 మిల్లీమీటర్లు నమోదవగా సత్యసాయి జిల్లాలో 14.9 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం గురువారం నమోదయింది. ఈ రెండు రోజులు పడిన వర్షపాతంతో జులై ఆఖరు వరకు పడాల్సిన సాధారణ వర్షపాతానికి వర్షం చేరుకుంది. జూన్ నుంచి ఇప్పటి వరకు అనంతపురం జిల్లా సాధారణ వర్షపాతం 117.9 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 117.7 మిల్లీమీటర్లు నమోదయింది. సత్యసాయి జిల్లాలో 129.9 సాధారణ వర్షపాతం కాగా 107.7 మిల్లీమీటర్లు నమోదయింది. ఈ రెండు రోజుల వర్షాలతో ఇప్పటి వరకు 20 శాతానికిపైగా లోటున్న వర్షపాతం సాధారణ స్థితికి చేరింది.



సత్యసాయి జిల్లాలో కదిరిలో 35.2 మిల్లీమీటర్లు అత్యధికంగా వర్షపాతం నమోదయింది. కొత్తచెరువులో 32.2 మిల్లీమీటర్లు, పుట్టపర్తిలో 29.2 మిల్లీమీటర్లు, నల్లమాడలో 24.6 మిల్లీమీటర్లు, ధర్మవరం 22.6మిల్లీమీటర్లు, బుక్కపట్నంలో 21.4 మిల్లీమీటర్లు నమోదయింది. ఇక అనంతపురం జిల్లాలో డి.హీరేహాళ్‌లో అత్యధికంగా నమోదయింది. బొమ్మనహాల్‌లో 36.4 మిల్లీమీటర్లు గుత్తిలో 36.4 మిల్లీమీటర్లు, ఉరవకొండలో 35.2 మిల్లీమీటర్లు, విడపనకల్లులో 34.4 మిల్లీమీటర్లు నమోదయింది. ఇతర ప్రాంతాల్లోనూ చిరుజల్లులు పడ్డాయి. గుమ్మగట్టలో అత్యల్పంగా 2.8 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది.

అదును దాటాక పదునుతో రైతుల్లో అమోమయం

వేరుశనగకు విత్తనం విత్తుకునే సమయం దాటాక పదును కావడంతో ఏ పంటలు సాగు చేసుకోవాలన్న అయోమయం రైతుల్లో నెలకొంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో వర్షాధారం కింద అత్యధికంగా సాగయ్యేది వేరుశనగ పంటయే. జూన్ ప్రారంభం నుంచి జులై 15వతేదీ లోపు అనువైన సమయంగా రైతులు భావిస్తారు. ఆ తరువాత వర్షాలొచ్చి పంట సాగు చేసినా దిగుబడులు పెద్దగా రావన్నది రైతుల నమ్మకం. ఇటువంటి పరిస్థితుల్లో సీజన్ దాటక వర్షపాతం నమోదయింది. ఇప్పటి వరకు చూస్తే అనంతపురం జిల్లా సాధారణ సాగు విస్తీర్ణం 9.15 లక్షల ఎకరాలవుతే అందులో ఇప్పటి వరకు విత్తనం పడింది కేవలం 2.62 లక్షల ఎకరాల్లోనే. 29 శాతం సాగు భూమి మాత్రమే సాగైంది. ఇందులో ప్రధాన పంట అయిన వేరుశనగ సాధారణ సాగు 5.71 లక్షల ఎకరాలయితే ఇప్పటి వరకు సాగైంది 1.23 లక్షల ఎకరాల్లో మాత్రమే. ఇక పత్తి పంట 1.27 లక్షల ఎకరాలయితే 65 వేల ఎకరాల్లోనే సాగైంది. ఇక సత్యసాయి జిల్లాలో వేరుశనగ సాధారణ సాగు ఏడు లక్షల ఎకరాలయితే ఇప్పటి వరకు విత్తనం పడింది 1.35 లక్షల ఎకరాలే. 19 శాతం మాత్రమే పంటలు సాగయ్యాయి. అందులో వేరుశనగ 5.08 లక్షల ఎకరాలు సాధారణ సాగయితే 1.04 లక్షల ఎకరాల్లోనే సాగైంది. 21 శాతం సాగైంది. ఇతర పంటలు అదే పరిస్థితి నెలకొంది.

జగనన్న విదేశీ విద్యాదీవెన సాయం అందజేత

ఐదుగురికి రూ.71,29,005 లబ్ధి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్



జగనన్న విదేశీ విద్యా దీవెన మెగా చెక్కును అందిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్, కలెక్టర్ గౌతమి

జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద అర్హులైన విద్యార్థుల ఖాతాల్లోకి నగదును తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి గురువారం నాడు జమ చేశారు. అనంతపురం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీచరణ్, కలెక్టర్ ఎం.గౌతమి, రాష్ట్ర నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ హరిత, రాష్ట్ర శాలివాహన కుమ్మరి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ మండెపూడి పురుషోత్తమ్, సోషల్ వెల్ఫేర్ నోడల్ ఆఫీసర్ మధుసూదన్ రావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బు కుటారి, డిటిడబ్ల్యువో అన్నాదొర విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద జిల్లాలో అర్హులైన 5 మంది విద్యార్థులకు సంబంధించి 2,37,84,371 రూపాయలను అందిస్తుండగా, రెండవ దశలో 71,29,005 రూపాయలను లబ్ధిదారుల ఖాతాలకు బటన్ నొక్కి ముఖ్యమంత్రి జమచేశారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉన్నత చదువులు చదివే విద్యార్థులకు జగనన్న ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందిస్తోందన్నారు. అనంతరం జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద అర్హులైన విద్యార్థులకు సంబంధించిన మెగా చెక్‌ను విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు మంత్రి, కలెక్టర్ అందజేశారు.

వర్షాలకు నేలకొరిగిన పంటలు

ప్రజాశక్తి-బొమ్మనహాల్



పత్తి పంటలో నిలిచిన వర్షం నీరు

రెండు, మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని పలు గ్రామాల్లో చేతికొచ్చిన పత్తి పంట నేల కొరిగింది. ఎకరాకు రూ. లక్ష పెట్టుబడి పెట్టి పంట సాగు చేయగా ఎకరాకు కేవలం నాలుగు క్వింటాళ్ల కంటే ఎక్కువ దిగు బడి రాలేదని రైతులు వాపోయారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో పంట పొలాల్లో నీరు నిలవడంతో అరకొర వచ్చే దిగుబడి సైతం నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక మొక్కజొన్న పంట కూడా నేల కొరిగిందని, మిరప పంట మొక్క దశలోనే కొట్టుకుపోయిందని, ఎదిగిన వరి నారమడులు కొట్టుకుపోయాయని పేర్కొన్నారు. బోరు బావుల్లో నీరు ఉన్నందున రెండో పంటగా పత్తి, మిరప, మొక్కజొన్న, వరి పంటలు సాగు చేసిన వేలాది మంది రైతులకు ఈ వర్షాలు నష్టాలు మిగిల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.

సమస్యలు పరిష్కరించాలని నల్లబ్యాడ్జీలతో నిరసన

ప్రజాశక్తి-గుత్తి



నిరసన వ్యక్తం చేస్తున్న ఎపిఎస్‌పిడిసిఎల్ ఉద్యోగులు

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఏపీ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో గుత్తిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఏపీఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట భోజన విరామ సమయంలో నాయకులు, ఉద్యోగులు, కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రధాన కార్యదర్శి కె. నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ఈపీఎఫ్ టు జిపిఎఫ్ ను అమలు చేయాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గ్రేడ్ 2 జూనియర్ లైన్ మెన్ లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. అన్ లిమిటెడ్ మెడికల్ పాలసీని వెంటనే అమలు చేయాలన్నారు. చనిపోయిన గ్రేడ్ 2 జేఎల్ఎం ల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిఈ రాజశేఖర్, ఏడిఈ మేఘరాజు, ఎఇ ఎం.శ్రీకుమార్, లైన్ ఇన్స్పెక్టర్లు లక్ష్మీకాంతరెడ్డి, ప్రహ్లాద, సీనియర్ లైన్ మేన్ లు శ్రీనివాసులు, కృష్ణ, తాడిపత్రి గుంతకల్లు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలి

యునైటెడ్ జెఎసి కమిటీ నేతల డిమాండ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మణిపూర్‌లో హింస నిర్మూలించి శాంతి నెలకొల్పాలని యునైటెడ్ జాయింట్ యాక్షన్ కమిటి నేతలు డిమాండ్ చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్ జేఏసి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెఎసి నాయకులు మాట్లాడుతూ మణిపూర్‌లో జరిగిన మారణహోమం అమానవీయమైందన్నారు. మహిళల్ని నగ్నంగా ఊరేగించి హత్య చేశారన్నారు. 140 మందికి పైబడి మృతిచెందారని తెలిపారు. రెండు తెగల మధ్య రిజర్వేషన్ విద్వేషాలు పెరిగి మారణహోమం చోటు చేసుకుందన్నారు. మానవ సమాజంలో ఇలాంటి సంఘటనలు ఆందోళనకరం అన్నారు. తక్షణమే అక్కడి శాంతి నెలకొల్పాలని కోరారు. మణిపూర్ సంఘటనను నిరసిస్తూ ఈ నెల 30వ తేదిన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని ర్యాలీ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెఎసి నాయకులు బంగారు బాషా, మానవ హక్కుల వేదిక నాయకులు చంద్రశేఖర్, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక కన్వీనర్ అబ్దుల్ రసూల్, సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సిపిఎం నగర కార్యదర్శులు వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇండ్ల ప్రభాకర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, నాగమ్మ, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ముస్కిన్, ఇస్మాయిల్, డిస్కోబాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నూర్ మహ్మద్, మాజీ గ్రందాలయ సంస్థ ఛైర్మన్ గౌస్‌మొద్దీన్, సిపిఐ జిల్లా నాయకులు మల్లికార్జున, ఎస్సీ, ఎస్టీ జేఏసి అధ్యక్షులు సాకే హరి, ఐఎంఎం అధ్యక్షులు మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మురుగుకాలువ కాదు.. రోడ్డు..!



బురదమయమైన రోడ్డు

ఆత్మకూరు : మండల కేంద్రంలోని ఎస్ఆర్ కాలనీ సీసీ రోడ్డుపై డ్రెయినేజీ నీరు రోడ్డుపైనే ప్రవహిస్తోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై పారుతున్న మురుగు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

కౌన్సిల్ సమావేశంలో సమస్యల ఏకరువు

తాగునీటి ఎద్దడిపై నేలపై బైఠాయించి సభ్యురాలి నిరసన

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంతో పాటు తన వార్డులో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ 23వ వార్డు కౌన్సిలర్ పద్మజ కౌన్సిల్ సమావేశంలో నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఛైర్‌పర్సన్ పొరాలు శిల్ప అధ్యక్షతన గురువారం కౌన్సిల్ హాల్‌లో కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీరో హవర్‌లో పద్మజ మాట్లాడుతూ తమ వార్డులో దీర్ఘకాలంగా తాగునీటి ఎద్దడి నెలకొన్నా పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. గతంలో పలు సమావేశాల్లో ప్రస్తావించినా ఫలితం లేదని, దీంతో కౌన్సిల్ హాలులో నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై కమిషనర్ దివాకర్‌రెడ్డి, ఇంజినీర్ సురేష్ మాట్లాడుతూ విద్యుత్ సమస్య కారణంగా నీటి సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతున్నట్లు తెలిపారు. తమ వార్డులో కూడా నాలుగైదు రోజులకు ఓ సారి కానీ తాగునీటి సరఫరా కావడం లేదని సభ్యురాలు గౌని లావణ్య ఆరోపించారు. గౌడ లేఅవుట్ జగనన్న కాలనీలో నీటి సమస్య ఉందని 1వ వార్డు సభ్యురాలు నాగవేణి ఫిర్యాదు చేశారు. తమ వార్డులో గల బొరుగుల బట్టి వల్ల వాతావరణం కాలుష్యం ఏర్పడుతోందని దీనిని పట్టణానికి దూరంగా తరలించాలని ఆమె కోరారు. సభ్యులు శ్రీనివాసరెడ్డి, గోవిందరాజులు, తదితరులు మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి, వీధి దీపాలు, తదితర సమస్యల పరిష్కారం కోసం సభ్యులందరూ కలిసి పురపాలక సంఘానికి నిధుల సాధన, పథకాల అమలుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం అజెండాలోని అంశాలకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. సమావేశంలో పాలకమండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న 23వ వార్డు కౌన్సిలర్ పద్మజ

ఉద్రిక్తతల మధ్య జెసిపిఆర్ ఆందోళన విరమణ

◆ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి వెంట రాగా ఛాంబర్లోకి అడుగుపెట్టిన మున్సిపల్ కమిషనర్ ◆మున్సిపల్ కమిషనర్, డిఈపై ప్రశ్నల వర్షం

ప్రజాశక్తి -తాడిపత్రి రూరల్

గత ఐదు రోజులుగా టిడిపి కౌన్సిలర్ల నిరసనతో తాడిపత్రి మున్సిపల్ కార్యాలయంలో స్తంభించిన పాలనా కార్యకలాపాలు గురువారం మధ్యాహ్నం నుంచి యథావిధిగా కొనసాగాయి. ఉద్రిక్తతల మధ్య టిడిపి మాజీ ఎమ్మెల్యే, స్థానిక మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి తన ఆందోళనను విరమించారు. స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద ఈనెల 20న డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పలు శాఖల అధికారులతో కలిసి ప్రారంభించారు. వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంలో మున్సిపల్ కమిషనర్ ప్రోటోకాల్ పాటించడం లేదని డాక్టర్లే లేని ఆరోగ్య కేంద్రాన్ని ఉన్నపాటుగా ప్రారంభించడానికి గల కారణాలను తెలియజేయాలని టిడిపి కౌన్సిలర్లు కమిషనర్‌ను ప్రశ్నిస్తూ గత ఐదు రోజుల నుంచి నిరసన చేపట్టారు. బుధవారం మధ్యాహ్నం నుంచి మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్ రెడ్డి కూడా టిడిపి కౌన్సిలర్ల నిరసనలో భాగస్వాములయ్యారు. బుధవారం మధ్యాహ్నం నుంచి ఆందోళన కొనసాగించిన జేసీ.ప్రభాకర్ రెడ్డి ఆరోజు రాత్రి కూడా మున్సిపల్ కార్యాలయంలోనే నిద్రించారు. గురువారం ఉదయం అక్కడే కాలకత్యాలు తీర్చుకున్నారు. ఇదిలా ఉండగా టిడిపి కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయంలోని తన ఛాంబర్ ఎదురుగా బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టడం ద్వారా తన విధులకు ఆటంకం కలుగుతోందని కమిషనర్ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. ఇలా బుధవారం మధ్యాహ్నం నుంచి గురువారం ఉదయం వరకు జెసి ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలోనే బస చేసి ఆందోళన కొనసాగించడం, టిడిపి కౌన్సిలర్ల నిరసన కొనసాగుతుండగానే గురువారం ఉదయం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి వెంటరాగా మున్సిపల్ కమిషనర్ ఎట్టకేలకు ఆయన ఛాంబర్లోకి వచ్చారు.మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న కమిషనర్ ప్రభాకర్ రెడ్డి దగ్గరికి వెళ్లారు. హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవంలో ప్రోటోకాల్ ఎందుకు పాటించలేదని ప్రశ్నించారు. ఆగస్టు నెలలో కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న మటన్ మార్కెట్‌కు సంబంధించి టెండర్లు జరగనుండగా అక్కడ ఏర్పాటు చేసిన మటన్ మార్కెట్ స్థలం చాలా విలువైనదని అందులో మటన్ మార్కెట్ నిర్మించడానికి ఎలా అనుమతి ఇచ్చారని కమిషనర్‌ను ప్రశ్నించారు. అడిగిన వాటికన్నిటికీ సమాధానం చెప్తేనే తాను నిరసన విరమిస్తానని అంతవరకు మున్సిపల్ కార్యాలయంలోనే తమ కౌన్సిలర్లతో కలిసి నిరసన చేస్తామని ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆగస్టు 8వ తేదీన మార్కెట్ వేలానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తామని అధికారులు ప్రభాకర్‌రెడ్డికి తెలిపారు. అధికారుల హామీతో టిడిపి కౌన్సిలర్లు, జెసి.ప్రభాకర్ రెడ్డి దీక్ష విరమించారు.ప్రస్తుతం తాత్కాలికంగా ఆందోళన విరమించినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా మార్కెట్ వేలంపాటలు నిర్వహిస్తే వదిలిపెట్టనని జేసీ ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు.



ప్రొటోకాల్‌పై కమిషనర్, డిఇని ప్రశ్నిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ జెసి.ప్రభాకర్‌రెడ్డి

మున్సిపల్ కార్యాలయం ముట్టడి భగ్నం

కార్మిక నేతల అరెస్టు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం చేపట్టిన మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ ముట్టడిని పోలీసులు భగ్నం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజాము నుంచే కార్మికులు ప్రధాన గేట్లను మూసివేసి బైఠాయించి ఉద్యోగులు ఎవరూ కార్యాలయం లోనికి వెళ్లకుండా అడ్డుకున్నారు. మధ్యాహ్నం వరకూ ప్రశాంతంగా కొనసాగింది. అప్పటి నుంచి అధికారులను కార్యాలయంలోకి అనుమతించాలని పోలీసులు కోరారు. ఇందుకు కార్మికులు ససేమిరా అనడంతో పోలీసులు, కార్మికుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. అనంతరం కార్మిక సంఘం నాయకులను అరెస్టు చేసి వివిధ పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణ, సిఐటియు పట్టణ 1వ, 2వ కమిటీ ప్రధాన కార్యదర్శులు వెంకట్ నారాయణ, ముత్తుజ, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు మాట్లాడుతూ సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సమాన పనికి సమాన వేతనంతో పాటు, పర్మినెంట్ చేయాలని, కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో పని చేసిన కార్మికులను అందరినీ విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు నైపుణ్యానికి తగ్గ వేతనం ఇవ్వాలన్నారు. ఇకపోతే మలేరియా కార్మికులు, గార్బేజ్ కార్మికులకు కార్మిక చట్టాలను అమలు చేయాలన్నారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని తెల్లవారుజాము నుంచి కార్మికులు కార్యాలయానికి గేట్లు వేసి నిరసన తెలుపుతున్నా ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం బాధాకరమన్నారు. వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వీరికి గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, భగత్‌సింగ్ ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్టీఆర్ శ్రీనివాసులు, ఆజాం, తదితరులు సంఘీభావం తెలిపి ఆందోళనలో పాల్గొన్నారు. అరెస్ట్ అయిన వారిలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణ, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, సిపిఎం ఒకటవ పట్టణ కార్యదర్శి రామిరెడ్డి, మున్సిపల్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు బండారు ఎర్రిస్వామి, సాకే తిరుమలేష్, నారాయణస్వామి సూర్యనారాయణ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య విభాగం నగర ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, శేషేంద్రకుమార్, నాగేంద్ర, శ్రీనివాస్‌మూర్తి, రాఘవేంద్ర, రవి, రామంజి, కిరణ్, మున్సిపల్ యూనియన్ కోశాధికారి లక్ష్మీనరసమ్మ, ఇంజినీరింగ్ విభాగం నాయకులు ఓబుళపతి, మురళీ, రాయుడు, పోతులయ్య, మల్లికార్జున, మణికంఠ, సూర్యనారాయణ, లోకేష్, లక్ష్మయ్య, కాంతమ్మ, లక్ష్మీదేవి, హెడ్ వాటర్ నాయకులు విరూపాక్షరెడ్డి, బాలకృష్ణ వన్నప్ప, దాదాపు 650 మంది కార్మికులు పాల్గొన్నారు.



మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణంను అరెస్టు చేస్తున్న పోలీసులు



సిఐటియు నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

పంచాయతీ కార్మికులను పట్టించుకోని ప్రభుత్వం


బెళుగుప్పలో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-బెళుగుప్ప

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఎంపిడిఒ రామచంద్రకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటూ వేతనాలు చెల్లించకుండా వేధించడం బాధాకరమన్నారు. జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలన్నారు. అలాగే పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని, 11వ పిఆర్‌సిలో కనీస వేతనం రూ.20వేలు చెల్లించాలని, స్వచ్ఛభారత్ కార్మికులను పంచాయతీ కార్మికులుగా గుర్తించి జీవో 680 ప్రకారం వేతనాలు ఇవ్వాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరికి సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు నారాయణస్వామి, ఎర్రిస్వామి, ఈరన్న, కుల్లాయప్ప, ఉమాపతి, వన్నూరుస్వామి, మల్లికార్జున, వన్నూరప్ప, కొల్లప్ప, శేషప్ప, తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టరేట్ : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్‌వి.నాయుడు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఉద్యోగుల కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి శివప్రసాద్ అధ్యక్షతన గురువారం గ్రామ పంచాయతీ కార్మికులు, స్వచ్ఛభారత్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో డిపిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిపిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్, నగర కార్యదర్శి ముత్తుజా, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు, నూర్ భాషా, మధు, నాగభూషణ, పెద్దన్న, నాగరాజు, సన్నీ, నాగేంద్ర, వేణు, నారాయణస్వామి, కుల్లయమ్మ ,అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం వద్ద గ్రామ పంచాయతీ, స్వచ్ఛ భారత్ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒ విజయభాస్కర్, ఇఒఆర్‌డి దామోదరమ్మకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, సిఐటియు మండల కార్యదర్శి సి.నాగేంద్ర, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.పుల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎన్.వేణుగోపాల్, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఓ.సిన్న ఆంజనేయులు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయ్, నాగేష్, నాగరాజు, రఘువీర్, గంగన్న, కొండన్న, వెంకటమ్మ, హనుమంతు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఉద్యోగాలకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకురాలు రమాదేవి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో కార్మికులు ఏళ్ల తరబడి పని చేస్తున్నా చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారన్నారు. తమ ఆరోగ్యాలను ఫణంగా పెట్టి పని చేస్తున్నా కుటుంబాలను పోషించుకోలేని దుస్థితిలో కార్మికులు ఉన్నారన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, ఉద్యోగానికి భద్రత కల్పించాలని, కార్మికులను రెగ్యులర్ చేయాలని, 11వ పిఆర్‌సిలో కనీస బేసిక్ వేతనం రూ.20వేలకు తగ్గకుండా చెల్లించాలని, స్వచ్ఛభారత్ కార్మికులను పంచాయతీ కార్మికులుగా గుర్తించాలని, బకాయి వేతనాలను పంచాయతీలతో సంబంధం లేకుండా ప్రభుత్వమే నేరుగా చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ జయరామ్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జయమ్మ, నాయకులు శివశంకర్, పంచాయతీ కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

నార్పల : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పరిపాలనాధికారి ఉమా దేవి, కార్యాలయం సీనియర్ సహాయకులు నూరు మొహమ్మద్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్మికులకు సిపిఎం మండల కార్యదర్శి కుల్లాయప్ప, సిఐటియు మండల నాయకులు చంద్రమౌళి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు బాలాజీనాయక్, ప్రధాన్, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, శివశంకర్, నారాయణస్వామి, చిన్నఅక్కుల్ల, పెద్దక్కుల్ల కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.


అనంతపురంలో డిపిఒకు వినతిపత్రం సమర్పిస్తున్న ఆర్‌వి.నాయుడు, నాయకులు

యల్లనూరు : ఉద్యోగులకు భద్రత కల్పించాలని కోరుతూ గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. ఈ సిఐటియు నాయకులు భాస్కర్ మాట్లాడుతూ కార్మికులను పంచాయతీల్లో ఎన్నో సమస్యలకోర్చి పనులు చేస్తున్నారన్నారు. వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అడ్మిషన్ అధికారి శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సూరి, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకటాచౌదరి, కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, కెవిపిఎస్ నాగభూషణం, సిఐటియు రామమోహన్, చిన్న ఓబులేసు, కుల్లాయప్ప, ఓబులయ్య, నారాయణస్వామి, పెద్దన్న, రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : పంచాయతీ, స్వచ్ఛభారత్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా నాయకులు రంగారెడ్డి, మధుసూదన్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపిడిఒ వరలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్వచ్ఛ భారత్ కార్మికుల సంఘాల నాయకులు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మన చేతుల్లోనే లివర్ సంరక్షణ

నేడు అంతర్జాతీయ హెపటైటిస్ దినోత్సవం


గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, లివర్ స్పెషలిస్టు ఎస్ టి.రజనేష్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

మనం జీవించే వాతావరణ పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవనశైలి వల్లే మన కాలేయం సంరక్షణ సాధ్యమని గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ అండ్ లివర్ స్పెషలిస్టు డాక్టర్. ఎస్ టి.రజనేష్‌రెడ్డి సూచించారు. ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం (హెపటైటిస్) సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ కాలేయ వ్యాధికి సంబంధించి ప్రజల్లో అవగాహన కలిగించేందుకే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏడాది జులై 28న అంతర్జాతీయ హైపటైటిస్ దినోత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. హెపటైటిస్-బి వైరస్‌ను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యూల్ బ్లూమ్‌బర్గ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఈ దినోత్సవాన్న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన జీవిస్తున్న వాతావరణ పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవనశైలి, ఇతర కారణాల వల్ల ఎన్నో వ్యాధులు వస్తున్నాయి. ఆయా వ్యాధుల్లో ఈ హెపటైటీస్‌వ్యాధి ఒకటి అన్నారు. దీన్ని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం అన్నారు. హైపటైటీస్‌ను ఎ, బీ, సీ, డీ, ఈలుగా గుర్తించినట్లు తెలిపారు. హెపటైటిస్ రాకుండా ఉండాలంటే ఇళ్లలోనే ఆహారం వండుకుని తినాలన్నారు. ముఖ్యంగా ఫ్రైలు తగ్గించుకోవాలన్నారు. ఆకుకూరలు, అన్నంతోపాటూ గింజలు, పప్పులు, ధాన్యాలను తినాలన్నారు. సీజన్‌వారీగా వచ్చే పండ్లను తినాలి. స్వీట్లు, చాక్లెట్లు, ఐస్‌క్రీములూ, బిస్కెట్లు, కేకులు, బేకరీ వస్తువులను తగ్గించుకోవాలన్నారు.

ప్రజాశక్తి కథనానికి స్పందన

గూగూడులో అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట

బోర్డులు ఏర్పాటు చేసిన అధికారులు

ప్రజాశక్తి-నార్పల

మండల పరిధిలోని గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాల్లో అక్రమ వసూళ్లకు అధికారులు అడ్డుకట్ట వేశారు. కుళ్లాయిస్వామి భక్తులకు 'బాదుడే బాదుడు' అంటూ గురువారం ప్రజాశక్తి దినపత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భక్తులతో గేటు అధికంగా వసూలు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో అధికారులు భక్తులకు ఇబ్బంది కలగకుండా అధికంగా వసూలు చేసే వారిని పిలిపించి ఇలా చేస్తే వేలం రద్దు చేస్తామని హెచ్చరించారు. అంతేగాకుండా అక్రమ వసూళ్లకు పాల్పడరాదని ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ నిర్ణయించిన మేరకు రుసుం వసూలు చేయాలని, లేనిపక్షంలో చర్యలు తప్పవని ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, ఎంపిడిఒ దివాకర్, ఆలయ కార్యనిర్వాహణాధికారిణి శోభ హెచ్చరించారు.



అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు

ముగిసిన జగనన్న సురక్ష

ప్రజాశక్తి-గుత్తి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం గుత్తిలో గురువారం ముగిసింది. మున్సిపాలిటీ పరిధిలోని 19, 20వ వార్డుల్లో కౌన్సిలర్లు కె.సుచరిత, రమణ అధ్యక్షతన జరిగిన సభలకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి. వన్నూరుబి, కమిషనర్ జి. శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా నాయకులు కె. మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ బి.వరలక్ష్మి, కౌన్సిలర్లు నజీర్, వరద, సచివాలయాల బూత్ కన్వీనర్ ఎం.రంగస్వామి, నాయకులు గురు ప్రసాద్ యాదవ్, సివి రంగారెడ్డి, సచివాలయాల కన్వీనర్లు భాస్కర్ రెడ్డి, రెడ్డమ్మ, తదితరులు పాల్గొన్నారు.


ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న అధికారులు, నాయకులు

రైతులకు అందుబాటులో విత్తనాలు, ఎరువులు

ప్రజాశక్తి-నార్పల

ప్రతి రైతుభరోసా కేంద్రంలో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని నార్పల-2, కేసేపల్లి రైతు భరోసా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆయా కేంద్రాల్లో ఉన్న విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువు, విత్తనాలను అందుబాటులో ఉంచడం ద్వారా పంటల సాగు పెంచవచ్చన్నారు. అలాగే ఇకెవైసి పూర్తి చేసుకున్న రైతులకు 14 విడత పిఎం కిసాన్ మొత్తం రూ.2వేలు రైతుల ఖాతాల్లో జమ అయిందన్నారు. కాగా ప్రతి రైతూ సాగు చేసిన పంటను ఈపంట నమోదు చేసుకోవాలన్నారు. లేకుంటే ప్రభుత్వ పథకాలను అనర్హులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సి.చిన్నవీరస్వామి, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండల పరిధిలోని దయ్యాలకుంటపల్లి రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించి విత్తనాలు, ఎరువులను పరిశీలించారు. అనంతరం మండలంలో సాగైన పంటల వివరాను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయాధికారి బాలనాయక్, మండల వ్యవసాయాధికారి శ్యాంసుందర్‌రెడ్డి, ఉద్యాన సహాయకుడు నరేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

పుట్లూరు : మండల పరిధిలోని అరకటివేముల సచివాలయాన్ని ఎంపిడిఒ యోగానందరెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ బీమా, జగనన్నకు చెబుదాం స్పందనలో వచ్చిన అర్జీలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపాలన్నారు. అదేవిధంగా డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టవా.?

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు సిఎం జగన్‌కు పట్టవా అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ ప్రశ్నించారు. మున్సిపల్ అవుట్‌సోర్సింగ్ కార్మికులను తక్షణమే రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, పట్టణాల జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, కరోనా సమయంలో పనిచేసిన కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, తదితర డిమాండ్లను పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ గురువారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక వినాయక కూడలి నుంచి కొత్త మున్సిపల్ కార్యాల యం వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కౌన్సిల్ సమావేశాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించిన సిఐటియు నాయకులను పోలీసులు అడ్డుకోవడంతో మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. దీంతో స్పందించిన ఛైర్‌పర్సన్ పి.శిల్ప సిఐటియు నాయకులు, కార్మికులతో చర్చించి ఈ డిమాండ్లపై కౌన్సిల్‌లో తీర్మానం చేసి పై స్థాయి అధికారులకు నివేదికను పంపుతామని తెలిపారు. అనంతరం నాగేంద్రకుమార్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సి పల్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిన సిఎం జగన్ అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా స్పం దించకపోవడం ఏంటని ప్రశ్నించారు. మున్సిపల్ కార్మికుల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఆగస్టులో నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరించారు. ధర్నాలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున, సీనియర్ నాయకులు నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగి శివ, మున్సిపల్ కార్మికుల యూనియన్ నాయకులు మల్లేష్, రాము, తిప్పేస్వామి, విజయ్, వన్నూరమ్మ, ఆదిలక్ష్మి, కామాక్షి, సిఐటియు నాయకులు శంకర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


గుత్తిలో ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

తాడిపత్రి : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పాత మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. ముందుగా కొత్త మున్సిపల్ కార్యాలయం నుంచి పాత కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రామాంజనేయులు, ఉమాగౌడ్, పారిశుధ్య విభాగం అధ్యక్ష, కార్యదర్శులు వన్నూరప్ప, నారాయణ, రాముడు, శంకర్, ఇంజినీరింగ్ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు జుబేర్, ఓబయ్య, ప్రసాద్, మహబూబ్‌బాషా, హరికృష్ణ, ధనలక్ష్మి, నాగలక్ష్మి, ప్రమీల, పర్మినెంట్ కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నరసింహమూర్తి, ఈశ్వరయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం సిఐటియు అనుబంధ సంస్థ ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడించారు. సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు, కార్మికులు ప్రదర్శనగా వెళ్లి కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయంలో బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండలాధ్యక్షుడు ఎం.మల్లేష్, సిపిఎం మండల కార్యదర్శి బి.రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, మున్సిపల్ పారిశుధ్య కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె.సూర్యనారాయణ, ఎన్.రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు కె.మహేష్, సహాయ కార్యదర్శి టి.సుంకన్న, కోశాధికారి బాలరంగన్న, నాయకులు ఈశ్వరయ్య, వినయ్, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజా, నరసింహ, మురళి, బాబా, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.


కళ్యాణదుర్గంలో మున్సిపల్ అధికారితో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

కళ్యాణదుర్గం : మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్త సమ్మెకు దిగుతామని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్‌ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అచ్యుత్ మాట్లాడుతూ సిఎం జగన్ కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించాలని, లేనిచో ఆగస్టు 7న చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తామని, అప్పటికీ స్పదించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులు శివ, వన్నూరుస్వామి, వెంకటేష్, రమణ, అలివేలమ్మ, నారాయణ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి

గుంతకల్లు : పాత గుంతకల్లు దోనిముక్కల రోడ్డు ఆర్టీటీ కార్యాలయం ఎదుట ఉన్న కాలనీలో విద్యుత్ ప్రమాదంలో మృతిచెందిన కుటుంబానికి ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యుదాఘాతంతో రైతు బోయ పుల్లన్న, కొడుకు పి.రవి మృతిచెందడం బాధాకమన్నారు. పుల్లన్నకు ముగ్గురు కూతుర్లు ఉన్నారన్నారు. వారికి అప్పులు చేసి మరీ పెళ్లిళ్ల చేశాడన్నారు. కూలీ పనులు చేసుకుని జీవించేవారు విద్యుత్ ప్రమాదంలో మృతిచెందడంతో కుటుంబం దిక్కులేనిది అయిందన్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమే ఇద్దరి ప్రాణాలు తీసిందన్నారు. ఇందుకు కారకులైన విద్యుత్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయడంతోపాటు ఒక్కొక్కరికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలు

బుక్కరాయసముద్రం : నియోజకవర్గంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక జనసేన నాయకులు కులాల ప్రస్తావన తీసుకొస్తూ విమర్శలు చేస్తున్నారని వైసిపి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వరకూటి కాటమయ్య గురువారం ఒక ప్రకటనలో అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సిఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఆయన బాటలోనే ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి పని చేస్తున్నారన్నారు. దీన్ని జీర్ణించుకోలేక జనసేన నాయకులు ఆరోపణలు చేయటం సిగ్గు చేటన్నారు.

'మా ఆడబిడ్డ పిహెచ్‌డి పట్టా తీసుకుంది'

పిసిసి మాజీ అధ్యక్షులు సాకే శైలజానాథ్

ప్రజాశక్తి-శింగనమల

'మా ఎస్టీ ఆడబిడ్డ పిహెచ్‌డి పట్టా తీసుకుని డాక్టర్ అయింది' అంటూ పిసిసి మాజీ అధ్యక్షులు సాకే శైలజానాథ్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల పరిధిలోని నాగులగుడ్డం గ్రామానికి చేరుకుని ఇటీవల పిహెచ్‌డి పట్టా తీసుకున్న సాకే భారతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి కూలి పనులు చేసుంటూ అటు కుటుంబానికి అండగా ఉంటూ ఇటు పిహెచ్‌డి పూర్తి చేయడం మామూలు విషయం కాదన్నారు. ఈ ఘనత మా ఆడబిడ్డ అయిన భారతి సాధించడం సంతోషకమరన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు రామ్‌చరణ్ యాదవ్, పూలప్రసాద్, భాస్కర్‌రెడ్డి, నాగరాజు, బండి రామాంజనేయులు, అంజి, ఓబిరెడ్డి, నాగభూషనాయుడు, వెంకటరాముడు, రాముడు, మునుస్వామి, నారాయణస్వామి, రాముడు నగేష్, దీపు, దాదు, రామకృష్ణ బాబా ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

రూ.2వేలకోట్ల లక్ష్యం దిశగా అడుగులు

ఎడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత

ప్రజాశక్తి-అనంతపురం

2023-24 వార్షిక సంవత్సరంలో రూ.2వేల కోట్ల లక్ష్యం దిశగా సమిష్టిగా అడుగులు వేయాలని ఎడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత పిలుపునిచ్చారు. గురువారం స్థానిక బ్యాంకు సమావేశ మందిరంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది రెండువేల కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకుని సిబ్బంది సమిష్టిగా పని చేయాలన్నారు. ముఖ్యంగా పాడి పరిశ్రమకు రైతులకు విరివిగా రుణాలు అందించాలని సూచించారు. ఇందులో భాగంగానే కోటంక ఉత్పత్తిదారుల సంఘానికి రూ.10 లక్షల మూల ధనం కింద రుణ వితరణ చేసినట్లు తెలిపారు. ప్రధాన కార్యాలయం లక్ష్యాలను నిర్ణీత గడువులోగా చేరుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు జనార్ధన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, హైదర్ వలీ, బ్యాంకు సిఇఒ రాప్రసాద్, సురేఖ, విజయులు, సుఖదేవ్‌బాబు, కవికుమార్ పాల్గొన్నాడు.

అదనపు ఖాజీగా పామిడి అజీమ్‌బాషా

ఉరవకొండ : పట్టణ అదనపు ఖాజీగా పామిడి అజీర్‌బాషాను నియమిస్తూ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎఎండి ఇంతియాజ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు ఖాజీ నియమించడంతో ఉరవకొండ ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు.

నేరాలు ఘోరాలు

కర్నాటక మద్యం పట్టివేత

అనంతపురం క్రైం : స్థానిక టీవీ టవర్ వద్ద బుధవారం రాత్రి నిర్వహించిన తనిఖీల్లో కర్నాటక మద్యం పట్టుబడినట్లు సెబ్ సీఐ ఆర్.రవిచంద్ర తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు సెబ్ ఏఎస్పీ జి.రామకృష్ణ ఆదేశాల మేరకు లెనిన్ నగర్‌లోని టీవీ టవర్ వద్ద సెబ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా కారులో తరలిస్తున్న 12 బాక్సుల్లో ఉన్న 1152 మద్యం టెట్రా పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కారును సీజ్ చేసి స్థానిక భవానీనగర్‌కు చెందిన బి.జగన్‌సింగ్, బుక్కరాయసముద్రం మండలం నీలంపల్లికి చెందిన జె.పెద్దిరెడ్డిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సీఐతోపాటు డీటీఎఫ్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసులు, ఎస్ఐ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

టీ దుకాణంలో చోరీ

గుత్తి : పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న చాయ్‌మహల్ టీస్టాల్‌లో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. చాయ్ మహల్ యజమాని బుధవారం రాత్రి వ్యాపారం ముగిసిన అనంతరం తాళాలు వేసుకుని ఇంటికి వెళ్లాడు. గమనించిన గుర్తు తెలియని దుండగులు తాళాలు తొలగించి లోనికి ప్రవేశించి క్యాష్ బాక్స్‌లో ఉన్న రూ.13 నగదు, సుమారు రూ.15వేలు విలువచేసే సిగరెట్ పాకెట్లను అపహరించుకెళ్లారు. ఘటనపై బాధితుడు ఎస్ఐ రామకృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశాడు.

మద్యం ప్యాకెట్లు ధ్వంసం

రాయదుర్గం : రాయదుర్గం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో 34 కేసుల్లో పట్టుబడిన 5,204 కర్నాటక మద్యం టెట్రా ప్యాకెట్ల(468 లీటర్ల)ను గురువారం సెబ్ అధికారులు ధ్వంసం చేశారు. సెబ్ అదనపు ఎస్పీ రామకృష్ణ ఆధ్వర్యంలో సిఐ జయనాథ్‌రెడ్డి, ఎస్ఐ హరికృష్ణ సిబ్బంది సహకారంతో రూ. 1,89,000 విలువ చేసే కర్నాటక మద్యం ప్యాకెట్లను పట్టణ పొలిమేరలో వాహనంతో తొక్కించి ధ్వంసం చేశారు.

అక్రమ వ్యాపారులపై అధికారుల కొరడా

అనంతపురం : ఉమ్మడి అనంతపురం జిల్లాలో లీగల్ మెట్రాలజీ అధికారులు అక్రమ వ్యాపారులపై గురువారం కొరడా ఝులిపించారు. వ్యాపారం ముసుగులో ప్రజలను మోసగిస్తున్న అక్రమ వ్యాపారులపై పెద్ద మొత్తంలో కేసులు పెట్టి జరిమానా విధించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అసిస్టెంట్ కంట్రోలర్ సుధాకర్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లోని గుంతకల్లు, మామిళ్లపల్లి, ధర్మవరం, మడకశిర, హిందూపురం, సి.కె.పల్లిలో ఉన్న బియ్యం, పప్పుదినుసులు, ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా తూకం ఉన్న బియ్యం, కంది పప్పు, ఎరువులు విక్రయించడంతోపాటు అధిక ధరలకు అమ్ముతున్న వారిపై 14 కేసులు నమోదు చేసి రూ.3,50,000 జరిమానా విధించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో ఇన్స్‌పెక్టర్లు మహమ్మద్‌గౌస్, శంకర్, శివశంకర్, టెక్నికల్ అసిస్టెంట్ అక్రమ్, ఆఫీస్, సబార్డినేట్ మహమ్మద్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పిఎం కిసాన్ నిధులు విడుదల

అనంతపురం : పిఎం కిసాన్ 14 విడత మొత్తం గురువారం రైతుల ఖాతాల్లో జమ అయింది. ఈకార్యక్రమాన్ని పట్టణంలో ఏర్పాటు చేసిన వర్చువల్ స్క్రీన్ ద్వారా జిల్లా వ్యవసాయ అధికారులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ, సహాయ వ్యవసాయ సంచాలకులు రవి, మండల వ్యవసాయ అధికారి శశికళ, ఎంపిపి వరలక్ష్మి, జెడ్పీటీసీ చంద్ర, మండల వ్యవసాయ మండలి సలహా ఛైర్మన్ సుబ్బారెడ్డి, రైతులు, డీలర్లు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ఉరవకొండ : ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న హరిజన గంగన్న కుటుంబానికి ఎమ్మెల్యే కేశవ్, సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు గురువారం రూ.10వేల విలువజేసే నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ మాజీ డైరెక్టర్ దేవినేని పురుషోత్తం, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు రేగటి నాగరాజు, మండల కన్వీనర్ విజయభాస్కర్, పట్టణ అధ్యక్షుడు రామాంజనేయులు, తిమ్మప్ప, మాజీ వైస్ ఎంపిపి రాజేష్, వరప్రసాద్, ఆనంద్, సుదర్శన్, వార్డు సభ్యుడు రామాంజనేయులు, సుధాకర్, మెపిడి గోపాల్, శీనా, గోపాల్, తదితరులు తెలిపారు.

జెఎన్‌టియు బోధనా సిబ్బందికి ఉద్యోగోన్నతులు

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు పరిధిలో ఉన్న పలువురు బోధన సిబ్బందికి ఉపకులపతి జి.రంగజనార్ధన ఆదేశాల మేరకు పదోన్నతులు కల్పించడంతోపాటు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రిజిస్ట్రార్ సి.శశిధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా కలికిరి ఇఇఇ విభాగం ఆచార్యులు ఎన్.విశాలిని కలికిరి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించినట్లు తెలిపారు. ఈమెతోపాటు పలువురికి పదోన్నతులు కల్పించినట్లు తెలిపారు.

ఆరోగ్య కేంద్రం తనిఖీ

పెద్దపప్పూరు : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ యుగంధర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా కేంద్రంలోని రికార్డులు, ఫార్మసీ, ల్యాబ్, వ్యాధి నిరోధక టీకాలు, కాన్పుల గదిని, వార్డులను పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే వారం ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీని తనిఖీ చేశారు. అక్కడి నుంచి 4వ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడి నుంచి పెద్దపప్పూరు-2లో మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్ నిర్వహించే ఈ సంజీవిని హబ్‌ను పరిశీలించి అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కళ్యాణ్‌కుమార్, ఉషారాణి, వైద్యాధికారి ఎం.భారతి, కమ్యూనిటీ హెల్తాఫీసర్ డి.శర్మాష్‌వలి, నాగారత్నాలు, లక్ష్మీకుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

29న 'తొలి అడుగులు' ఆవిష్కరణ

అనంతపురం : జిల్లాకేంద్రంలో వివిధ సభ్యులు రాసిన కవితల సంకలనం 'తొలి అడుగులు' మలి ముద్రణను ఈనెల 29న ఆవిష్కరించనున్నట్లు 'మనలో మనం' వాట్సప్ గ్రూప్ అడ్మిన్ జి.నిర్మలారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరోజు ముందుగా అనంతపురం-ధర్మవరం రోడ్డులోని శ్రీసత్యసాయి హయ్యర్ లెర్నింగ్ ఇన్స్టిట్యూట్ ఎదురుగా ఉన్న ఆచార్య దేవకి నివాసంలో ఆత్మీక కలయిక ఉంటుందన్నారు. ఈ సమూహంలో ప్రతివారం నిర్వహించిన చిత్రానికి కవిత శీర్షిక ద్వారా సభ్యులు రాసిన కవితల సంకలనం 'తొలిఅడుగులు' మలిముద్రణ ఆవిష్కరణ కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, ప్రముఖ రచయిత్రి శశికళ హాజరుకానున్నట్లు తెలిపారు

కాలుష్య రహిత సమాజానికి కృషి

అనంతపురం : కాలుష్య రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీచైతన్య పాఠశాల ఎజిఎం సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. ప్లాటేషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం నగరంలోని కోర్టు రోడ్డులో ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు ప్రాణకోటికి జీవనాధారం అన్నారు. కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతోపాటు సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబస్సుం, వైస్ ప్రిన్సిపల్ బాలకృష్ణ, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్‌లు అప్పలనాయుడు, మహేష్, సిరాజుద్దీన్, ప్రైమరీ ఇన్‌ఛార్జి నీరజ, భారతి, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి తేజస్విని, ఎఒ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.


మొక్కలను నాటుతున్న శ్రీచైతన్య పాఠశాల సిబ్బంది, విద్యార్థులు

ఈక్రాప్ చేయించుకుంటేనే ప్రయోజనం

ఉరవకొండ : 2023 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని ఎడిఎ పద్మజ సూచించారు. గురువారం ఈక్రా బుకింగ్ చేసే విధి విధానాలపై పట్టణంలోని లయన్స్ క్లబ్ కార్యాలయంలో ఉరవకొండ డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు గ్రామ అగ్రికల్చర్, సెరికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు, ఎంపిఇఒలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు శుభకర్, మధుకర్, పెన్నయ్య, స్వాతి, రైతు భరోసా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు పంపిణీ చేస్తాం..

ఉరవకొండ : పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు సబ్సిడీతో ఎరువులు పంపిణీ చేస్తున్నట్లు విడపనకల్ మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య తెలిపారు. గురువారం విడపనకల్లు మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువుల దుకాణంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసి జాతికి అంకితం చేసిందన్నారు. ఇందులో భాగంగానే విడపనకల్లు మండల వ్యాప్తంగా 14 పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రోమోర్ ఏరియా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ హార్టికల్చర్ అసిస్టెంట్ దీనాకుమారి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 21లోపు ఓటరు సర్వే పూర్తి చేయాలి

శింగనమల : మండలవ్యాప్తంగా వచ్చేనెల 21వతేదీలోపు ఓటరు జాబితా సర్వే పూర్తి చేయాలని తహశీల్దార్ ఈశ్వరమ్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రంలోని 81, 82, 83, 84 పోలింగ్ కేంద్రాల్లో చేపట్టిన ఓటరు సర్వేను తహశీల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతిఒక్క బిఎల్ఒ, మహిళా పోలీసులు ఇంటింటికీ వెళ్లి పక్కాగా ఓటరు జాబితా పూర్తి చేయాలన్నారు. ఎవరైనా గ్రామంలో చనిపోయినట్లయితే ఓటర్ జాబితా నుంచి తొలగించాలన్నారు. అలాగే మార్పులు, చేర్పులను సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ ఉదయ్‌కుమార్, విఆర్ఒ తాతయ్య, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగేంద్ర, మహిళా పోలీస్ హరిత, ఇంజినీర్ జయశ్రీ, విఆర్ఎ రామాంజనేయులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నాయకుడి మృతికి నివాళి

ఆత్మకూరు : మండలం మదిగుబ్బ గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు నాగభూషణం మృతికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నివాళులర్పించారు. నాగభూషణం మృతిచెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఘనంగా మొహరం వేడుకలు

శింగనమల : మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో మొహరం వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. ముఖ్యంగా చిన్నజలాలపురం, గురుగుంట్ల, గోవిందరాయునిపేట గ్రామాల పీర్లస్వాములు గురువారం మండల కేంద్రంలో కలిశాయి. ఈ మూడు గ్రామాల నుంచి వచ్చిన పీర్లస్వాములతో గ్రామ పురవీధులు భక్తులతో కిటకిటలాడాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గార్లదిన్నె ఎస్ఐ సాగర్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ

యాడికి : మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డులో ఏర్పాటు చేసిన నూతన పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. సిఐ కార్యాలయం వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి ముళ్లపొదలు తొలగించాలని చుట్టూ సిఐ శంకర్‌రెడ్డి, ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డికి సూచించారు. అనంతరం పాత పోలీస్ స్టేషన్ వెళ్లి పరిసరాలు పరిశీలించారు. అనంతరం సమస్యాత్మక గ్రామం కోనుప్పలపాడు వెళ్లి గ్రామం అంతా కలియతిరిగారు.


సూర్యానగర్ ప్రధాన రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని సూర్యానగర్ 80 అడుగుల రహదారి విస్తరణ పనులకు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ రూ.1.98 కోట్ల ఎన్ క్యాప్ నిధులతో రహదారి పనులు చేపట్టినట్లు తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. రూ.800 కోట్లతో ఇప్పటికే నగరంలోని ప్రధాన రహదారులను అభివృద్ధి చేశామన్నారు. రానున్న 2, 3 నెలల్లో వీధుల్లో కూడా సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణం పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం సలీం, డిప్యూటీ మేయర్లు దాసరి వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మేయర్ రాగే పరశురాం, కార్పొరేటర్లు అబుసాలెహా, సైఫుల్లాబైగ్, బాబా, అనిల్‌కుమార్, కమల్‌భూషణ్, వైసిపి నాయకులు బండి శ్రీకాంత్, గోసల లక్ష్మన్న, రాగే యల్లప్ప, పవన్, రామాంజి, వార్డు పెద్దలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సాహితీఉత్సవాల ప్రతినిధిగా శాంతినారాయణ

ప్రజాశక్తి-అనంతపురం



కేంద్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో, కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో భోపాల్‌లో నిర్వహించనున్న సాహిత్యోత్సవాల ప్రతినిధిగా జిల్లాకు చెందిన కవి శాంతినారాయణ పాల్గొననున్నారు. ఈ ఉత్సవాల్లో ప్రపంచం నలుమూలల నుంచి 70 భాషలకు పైబడిన దేశ విదేశాలకు చెందిన సాహిత్య వేత్తలు, సుప్రసిద్ధ కవులు, కథా నవలా రచయితలు, సాహిత్య విమర్శకులు, జానపద సాహిత్య కళాకారులు, గాయకులు, పాత్రికేయులు ఆహ్వానితులుగా పాల్గొంటున్నారు. అలాంటి సాహిత్యోత్సవాల్లో పాల్గొనేందుకు తనకు అవకాశాన్ని కల్పించినందుకు గర్వపడుతున్నానని శాంతినారాయణ తెలిపారు.

పెద్దాసుపత్రి వద్ద అన్నదానం

ప్రజాశక్తి-అనంతపురం



అన్నదాన చేస్తున్న నిత్యసురభి ట్రస్టు ఛైర్‌పర్సన్ నిర్మలామురళి, తనయుడు కవిన్ ఆదిత్య

నిత్యసురభి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నగరంలోని పెద్దాసుపత్రి ఎదుట పేదలకు గురువారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు ఛైర్‌పర్సన్ ఎస్.నిర్మలామురళి మాట్లాడుతూ ట్రస్టు అధ్యక్షులు పురుషోత్తమ మురళీకృష్ణ చిన్నాన్న జి.ఎస్.రాధాకృష్ణ వర్ధంతిని పురస్కరించుకుని అన్నదానం చేసినట్లు తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి ఆసుపత్రికి వచ్చే రోగులు, బంధువుల ఆకలి తీర్చడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మలామురళి తనయుడు ప్రవీణ్‌ఆదిత్య, ట్రస్టు సభ్యులు కవిన్ ఆదిత్య, సుబ్రమణ్యం, ఓబుళపతి, కిష్టప్ప, నబిరసూల్, సుబ్బారావు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభం

కణేకల్లు : కణేకల్లులో రూ. 22 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్ర శిలాఫలకాన్ని గురువారం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, విద్యుత్ ఉపకేంద్రాన్ని జడ్పిటిసి పద్మావతి ప్రారంభించారు అనంతరం ప్రజాప్రతినిధులు, విద్యుత్ అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కాపు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ఎవరికైనా పథకాలు అందకపోతే అధికారుల దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈఈ శేషాద్రిశేఖర్, ఎడి గురురాజ్, ఎఇ శంకర్‌నాయక్, వైసిపి టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, మారెన్న, నాగరాజు, రామన్న, సొల్లాపురం భాస్కర్, డాక్టర్ సోమన్న, మహబూబ్ పీరా, నబీసాబ్, వన్నూర్, హనుమంతరాయుడు, అల్లా బకాష్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

రాయలసీమ ద్రోహి.. చంద్రబాబు

ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత

ప్రజాశక్తి-అనంతపురం

టిడిపి అధినేత చంద్రబాబు రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం నగరంలోని 11వ డివిజన్‌లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించి లబ్ధిదారులకు ఉచితంగా సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపికి, చంద్రబాబుకు కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ప్రాజెక్టులు గుర్తుకు వస్తాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేని చంద్రబాబు, సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనేక సాగునీటి ప్రాజెక్టులకు వైఎస్ రాజశేఖరరెడ్డి రూపకల్పన చేశారని గుర్తు చేశారు. వెనుకబడిన రాయలసీమకు ద్రోహం చేసిన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమేనని తెలిపారు. ప్రధానంగా కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాకు కష్ణా జలాల కోసం ఎంతో మంది పోరాటం చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కోగటం విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మేయర్ రాగే పరశురాం, మార్కెట్ యార్డు ఛైర్మన్ ఫయాజ్, జెసిఎస్ కన్వీనర్ లక్ష్మన్న, కార్పొరేటర్లు రామాంజినమ్మ, దేవి, బాబా ఫకృద్దీన్, కమల్‌భూషణ్, కో ఆప్షన్ సభ్యుడు షంషుద్దీన్, వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, గృహసారథులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుందుర్పి : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక జగన్‌తోనే సాధ్యమని ఎంపిపి కమల నాగరాజు పేర్కొన్నారు. కుందుర్పి, ఎనుములదొడ్డి ఆర్‌బికె కార్యాలయంలో గురువారం ఆయా గ్రామాల సర్పంచిలు మారుతీశ్వరిరామ్మూర్తి, మహాదేవమ్మల అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారు లు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకట నాయుడు, తహశీల్దార్ విజయకుమారి, జడ్పిటిసి రాధాస్వామి, సచివాలయ మండల కన్వీనర్ ఈ.రాము, సత్యనారాయణ శాస్త్రి, వైస్ ఎంపిపి సోమనాథ్, ఎంపిటిసి గంగమ్మ హనుమంతరాయుడు, నాగరాజు, రాజగోపాల్, వైసిపి నాయకులు కె.రామ్మూర్తి, విజయ్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

విరివిగా రైతులకు రుణాలు

ఎడిసిసి బ్యాంకు మేనేజర్ ఎం.మల్లికార్జున

ప్రజాశక్తి-ఉరవకొండ

రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా బలోపేతం చేయడమే ధ్యేయమని అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ఉరవకొండ బ్రాంచి మేనేజర్ ఎం.మల్లికార్జున తెలిపారు. గురువారం వాహనాల రుణాలు విధివిధానాలపై తన ఛాంబర్‌లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు పరిధిలో ఖాతాదారులుగా ఉన్న ప్రతి ఒక్క రైతుకూ అర్హతను బట్టి కార్లు, త్రీవీలర్, టూ వీలర్ తదితర వెహికల్ లోన్లు పంపిణీ చేసేందుకు సహకార బ్యాంకు శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా వెహికల్ లోన్స్ సంబంధించి 10శాతం వడ్డీతో నెలవారి కంతులకు చాలా తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తున్నట్లు వివరించారు. లోన్లు తీసుకునే రైతులు వెహికల్ మొత్తం ఖరీదులో 10 శాతం డౌన్ పేమెంట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా రైతులకు కార్లు, ట్రాక్టర్లు, మూడు చక్రాల వాహనాలుతో పాటు ద్విచక్ర వాహనాలకు లోన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హతను బట్టి రూ.20లక్షల వరకూ, స్వల్ప కాలిక రుణాల కింద ఎకరాకు 39 వేలు చొప్పున ఒక్కొక్క రైతుకు గరిష్టంగా రూ.3లక్షల వరకూ క్రాప్‌లోన్లు కూడా మంజూరు చేస్తామన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెం.90102 34846ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో విడపనకల్లు సహకార సంఘం సొసైటీ ఛైర్మన్ శ్రీరాములు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత 'బాబు'కు లేదు

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



మహిళకు కరపత్రం అందజేస్తున్న విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఉరవకొండ

రాయలసీమ నుంచి గెలిచి ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుకు ఇక్కడి ప్రాజెక్టుల గురించి మాట్లాడే అర్హత లేదని మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. గురువారం విడపనకల్లు మండలం పొలికి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకోవడంతోపాటు ప్రభుత్వ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు ఏనాడూ ఒక్క సాగునీటి ప్రాజెక్టును పూర్తి చేసిన పాపానపోలేదన్నారు. తన పాలనలో ప్యాకేజీ కోసం అప్పటి కేంద్ర ప్రభుత్వంతో రాజీపడి రాయలసీమ ప్రజలను నిట్టనిలువునా మోసం చేశారన్నారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు జగన్‌ను విమర్శించడం బాధాకరమన్నారు. చంద్రబాబు కుయుక్తులు, ఎల్లో మీడియా విష ప్రచారాన్ని ప్రజలు విశ్వసించరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కరణం పుష్పావతి భీమ్‌రెడ్డి, జడ్పిటిసి హనుమంతు, జెసిఎస్ మండల కన్వీనర్ భరత్‌రెడ్డి, ఎంపిడిఒ శ్రీనివాసులు, తహశీల్దార్ ఈరమ్మ, సర్పంచి బోయ నాగమ్మ, ఉప సర్పంచి శ్రీనివాసులు, ఉరవకొండ వైస్ ఎంపిపి నరసింహులు, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గోవిందు, మాజీ జడ్పిటిసి తిప్పయ్య, చిన్న వెంకటేశులు, పెద్ద వెంకటేశులు, బోయ నాగేంద్ర, సుంకన్న, గిరిబాబు, కేశన్న, రాజశేఖర్, భీమ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు నివాళి

అనంతపురం కలెక్టరేట్ : మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా జిల్లా పెన్షనర్‌ల సంఘం ఆధ్వర్యంలో గురువారం పెన్షనర్స్ భవన్‌లో చిత్రపటానికి నాయకులు పూల మాలలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు బి.పెద్దన్నగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప హాజరై మాట్లాడుతూ దేశానికి అబ్దుల్ కలాం ఆదర్శవంతమైన సేవలు అందించారని తెలిపారు. గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం నేటి తరాలకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో పెన్సనర్‌ల సంఘం జిల్లా నాయకులు రామక్రిష్ణ, ప్రభాకర్, డేనియల్, ప్రభాకర్, వేణుగోపాల్, సత్యనారాయణ, మధు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





సి.నాగప్రణీత్ -578 | జి.హేమలత - 577 | బి.విశాల్ -575 | వి.జాష్ణవి -571 | కె.హవీష్ కుమార్‌రెడ్డి - 564

భవిష్యత్తుకు కేరాఫ్ 'రావూస్'

- కార్పొరేట్‌కు దీటుగా పటిష్ట విద్యాబోధన
- అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న రావూస్ విద్యార్థులు
- కరస్పాండెంట్ ఎస్.మాధవరావు

ప్రజాశకి - అనంతపురం

భవిష్యత్తు తరాల అభ్యున్నతి, ఉన్నత ఆశయాలకు అనుగుణంగా కార్పొరేట్‌కు మించి అత్యుత్తమ విద్యాబోధనను అనంతపురం రావూస్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్నారు. అనంతపురం నగర వాసుల నమ్మకమైన విద్యాసంస్థగా ఓబులదేవనగర్‌లోని రావూస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నిలుస్తోంది. యాజమాన్యమే పాఠశాల ఉపాధ్యాయులు కావడం వల్ల ప్రతి విద్యార్థినినీ ప్రతిభావంతులగా తీర్చిదిద్దడంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలు మాదిరి ప్రచార ఆర్భాటాలకు వెళ్లకుండా విద్యార్థులకు అత్యుత్తమైన విద్యాబోధన అందించడమే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం ముందుకు సాగుతోంది. 2022-23 పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించి ఈ పాఠశాల మరోసారి తనపేరును నిలుపుకుంది. 66 మంది పరీక్షలు రాయగా అందరూ ఉత్తీర్ణులు అయ్యారు. వీరిలో 56 మంది ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులు కావడం విశేషం, 10 మంది ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు.



రావూస్ కరస్పాండెంట్.. ఎస్.మాధవరావు

2022-23 విద్యాసంవత్సరం పదవతరగతి పరీక్షా ఫలితాల్లో సి.నాగప్రణీత్ 600 మార్కులకు గాను 578, జి.హేమలత 577, బి.విశాల్ 575, వి.జాష్ణవి 571, కె.హవీష్‌కుమార్‌రెడ్డి 564, టి.దివ్యశ్రీ 561 మార్కులు సాధించారు. ఇలా 26 మంది విద్యార్థులు 500 మార్కులకుపైబడి ఉత్తమ ప్రతిభ సాధించారు.

పటిష్ట విద్యాబోధన అందిస్తున్నాం..
రావూస్ ఇంగ్లీషు మిడియం హై స్కూల్ కరస్పాడెంట్ ఎస్.మాధవరావు

ప్రతి విద్యార్థీ అత్యుత్తమ ఫలితాలు సాధించేలా పటిష్ట విద్యను అన్ని సబ్జెక్టుల్లో అందిస్తున్నామని రావూస్ పాఠశాల కరస్పాడెంట్ సకలామాధవరావు తెలిపారు. ప్రజాశక్తి విద్యావికాసం ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన పలు విషయాలను వెల్లడించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి సబ్జెక్టుల వారీగా శిక్షణ ఇవ్వడం ద్వారా వారూ ముందుకు వెళు తున్నారు. అనువజ్ఞులైన ఉపాధ్యాయులతో అత్యుత్తమ విద్యాబోధన అందిస్తున్నాం. విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసానికి, సెల్ఫ్ కాన్ఫిడెంట్ డెవలప్‌మెంట్ కోసం యెగా, ధ్యానం వంటి ప్రత్యేక క్లాసులను నిర్వహిస్తున్నాం. ప్రతి విద్యార్థీ అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేస్తున్నాం. ఫలితాలు ఏవైనా రావూస్ విద్యార్థులదే విజయం అన్న నానుడిని ప్రతి ఏడాదితో పాటు 2022-23 విద్యాసంవత్సరంలో కూడా తమ విద్యార్థులు నిరూపించారు. విద్యతో పాటు అన్ని రంగాల్లో తమ విద్యార్థులు రాణించే విధంగా ప్రస్తుత పోటీ ప్రపంచానికి ధీటుగా రావూస్ విద్యాస ంస్థలో విద్యాబోధన అందిస్తున్నాం. తల్లితం డ్రులు తమ విద్యాసంస్థపై ఉంచుతున్న నమ్మకాన్ని మరింత బాధ్యతగా భావించి వారి పిల్లల భవిష్యత్ కోసం రావూస్ ఇంగ్లీష్ మీడి యం హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం కృషిచేసుందని అన్నారు.



రావూస్ పాఠశాల



ప్రతిభకు నిలయం
శ్రీప్రగతి విద్యానికేతన్

కరస్పాండెంట్ గిద్దలూరి వరదరాజులు

ప్రజాశక్తి-అనంతపురం

ప్రతిభకు నిలయం నగర శివారులోని సిండికేట్ నగర్‌లో ఉన్న శ్రీప్రగతి విద్యానికేతన్ అని కరస్పాండెంట్ గిద్దలూరి వరదరాజులు పేర్కొన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడం శ్రీ ప్రగతి విద్యానికేతన్ ప్రత్యేకత అన్నారు. తమ పాఠశాల పూర్తి గ్రామీణ ప్రాంత వాతావరణం లో కాలుష్యరహితంగా ఉంటుందని అన్నారు. సాధారణ ఫీజులతో అధునాతన విద్యను ఇంగ్లీష్ మీడియంలో అందిస్తున్నామన్నారు. పచ్చని చెట్ల కింద ఆహ్లాదకర వాతావరణంలో తరగతి గదులు ఏర్పాటు చేశామన్నారు. అన్ని వసతులతో ట్రెయిన్డ్ ఉపాధ్యాయులచే విద్యను అందిస్తున్నామన్నారు. 2022-23 పదో తరగతి పరీక్షల్లో తమ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. వారిలో ఎన్. స్నేహలత 546/600, ఎన్.దివ్య 540, సి.తేజస్విని 498 మార్కులు సాధించి పాఠశాల టాపర్స్‌గా నిలిచారన్నారు. మిగిలిన విద్యార్థులు కూడా ఉత్తమ మార్కులు సాధించారని, వారికి పాఠశాల యాజమాన్యం తరపున అభినందనలు తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించాలంటే అందుకు తగ్గ మౌలిక వసతులు చాలా అవసరం అని అందుకు తగ్గట్టుగా పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ద్వారా పాఠశాల స్థాయి నుంచే అవగాహన కల్పిస్తున్నామ న్నారు. వెనుకబడిన విద్యార్థులకు స్టడీ హవర్స్ ద్వారా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేరువగా ఉంటున్నామన్నారు. చుట్టుపక్కల గ్రామాల వారికి బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. 26 ఏళ్లుగా తమ పాఠశాలను ఆదరిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులకు ప్రగతి అక్షరాభివందనాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులకు అధునాతన సదుపాయాలు, వసతులతో కూడిన విద్యను అందించి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆశయాలు నెరవేరుస్తూనే సమాజానికి ఉత్తమ పౌరులను అందిస్తామని తెలిపారు.


పేపర్ బ్యాగులు తయారు చేస్తున్న విద్యార్థులు


కరస్పాండెంట్ గిద్దలూరి వరదరాజులు


స్నేహలత (564/600)


ఎన్.దివ్య (540/600)


సి.తేజస్విని (540/600)

సాధారణ విద్యార్థులతో
అసాధారణ ఫలితాలు

'నవభారత్' స్కూల్ కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్

ప్రజాశక్తి-అనంతపురం

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించడమే తమ లక్ష్యమని నగరంలోని కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న నవభారత్ ఇంగ్లీషు మీడియం పాఠశాల కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్ పేర్కొన్నా రు. విశాలమైన తరగతి గదుల్లో పాఠాలు, ఆటస్థలంలో క్రీడా పోటీలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. అధునాతన కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ పద్ధతుల్లో బోధన ఉంటుందన్నారు. విద్యార్థులకు హాస్టల్ వసతితో పాటు నాణ్యమైన వసతి సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. వీక్లీ టెస్ట్, ఇతర పరీక్షల ద్వారా విద్యార్థులను చదువు, క్రీడల్లో రాటుదేలేలా చర్యలు చేపడతామన్నారు. తమ పాఠశాలలో బాలల దినోత్సవం, మ్యాథ్స్ డే, శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు, సంక్రాంతి సంబరాలు, స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ వేడుకలు, తదితర దినోత్సవాలతో విద్యార్థులను ఒత్తిడి నుంచి దూరం చేసేలా కృషి చేస్తామన్నారు. అలాగే విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేలా సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహిస్తా మన్నారు. విద్యావ్యవస్థలో రానున్న మార్పులకు అనుగుణంగా అధునాతన విద్యను అందించేలా ముందుకెళతామని పేర్కొన్నారు.


'నవభారత్' స్కూల్ కరస్పాండెంట్ నిట్టూరు శశిభూషణ్



నవభారత్ పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల విజయ సంకేతం

ఆహ్లాదకర వాతావరణంలో
ఒత్తిడి లేని విద్య

లిటిల్ ఫ్లవర్ కరస్పాండెంట్ ఆంజనేయులు

ప్రజాశక్తి-అనంతపురం

విద్యార్థులకు ఆహ్లాదకర వాతావరణంలో ఒత్తిడి లేని విద్యను అందిస్తామని నగరంలోని ఆదిమూర్తినగర్‌లో ఉన్న శ్రీ లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీషు మీడియం పాఠశాల కరస్పాండెంట్ ఎస్.ఆంజనేయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు తమ పాఠశాలకు ఎక్కువగా వస్తుంటారని వారికి తక్కువ ఫీజు, హాస్టల్ వసతితో విద్యను అందిస్తామన్నారు. విద్యలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులచే పాఠాలు బోధిస్తామ న్నారు. దాదాపు 40 ఏళ్లుగా పాఠశాల నిర్వహిస్తున్నామని, అనేక మంది విద్యార్థులు తమ పాఠశాలలో చదువుకుని ఉన్నత స్థాయిలో నిలదొక్కుకున్నారన్నారు. ప్రస్తుతం పిల్లలకు విద్య అందిస్తే చాలని అదే తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే ఆస్తి అని పేర్కొన్నారు. విద్యార్థులకు క్రీడా పోటీలు, అన్ని రకాల పాఠశాల దినోత్సవాలు నిర్వహిస్తూ వారిలో ఉత్తేజం తీసుకొస్తామన్నారు. ఇదే స్ఫూర్తితో మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు చేరువ చేస్తామన్నారు.

పది ఫలితాల్లో అనంత 66.25 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-అనంతపురం

పదవ తరగతి ఫలితాల ఉత్తీర్ణతలో అనంతపురం జిల్లా ఈ ఏడాది 16.55 శాతం మెరుగుదల సాధించింది. ఈ సారి 66.25శాతం ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా 29,666 మంది పరీక్షలు రాయగా అందులో 19,654 మంది ఉత్తీర్ణత సాధించారు. 10,012 ఫెయిల్ అయ్యారు. ఇందులో 15,307 మంది బాలురు పరీక్షలు రాయగా 9594 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలుర ఉత్తీర్ణత శాతం 62.68గా ఉంది. బాలికలు 14,359 మందికి గాను 10,060 మంది ఉత్తీర్ణత సాధించారు. వారి ఉత్తీర్ణత 70.06 శాతం ఉంది. మొదటి శ్రేణిలో జిల్లా వ్యాప్తంగా 14,652 మంది, ద్వితీయశ్రేణిలో 3460 మంది, తృతీయ స్థాయిలో 1542 మంది ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో అత్యధిక ఉత్తీర్ణత సాధించిన మండలాల్లో తాడిపత్రి ఉండగా, ద్వితీయ శ్రేణిలో అనంతపురం మండలం ఉంది. చివరి స్థానంలో కూడేరు మండలం నిలిచింది. తాడిపత్రి మండలంలో 2418 మందికి విద్యార్థులకు గాను 1921 మంది ఉత్తీర్ణులు అయ్యారు. రెండవ స్థానంలో అనంతపురం మండలంలో 7265 మందికి గాను 5686 మంది పాస్ అయ్యారు. కూడేరులో 337 మంది పరీక్షలు రాయగా అందులో కేవలం 122 మంది మాత్రమే పాస్ అయ్యారు. జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలలు 16 ఉన్నాయి. గతేడాదికి ఈఏడాదికి 16.55 శాతం పెరిగింది.

◆ గతం కంటే 16.57 శాతం మెరుగుదల

ఫలించిన నైట్ విజన్

ఈ సారి పది ఫలితాలు మెరుగవ్వాలన్న ఉద్దేశంతో జిల్లా విద్యాశాఖ అధికారులు నైట్ విజన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పరీక్షలకు నెల ముందు విద్యార్థులను రాత్రిపూట పాఠశాలల్లో చదివించారు. డిఇఒ సాయిరాం ఈ కార్యక్రమంపై శ్రద్ధపెట్టి ఆయా పాఠశాలలను నిరంతరం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చి గతేడాది కంటే ఈ ఏడాది 16.55 శాతం ఫలితాల మెరుగునకు దోహదం చేసింది. ఈ సారి ఫలితాలు ఆశాజనకంగానే వచ్చాయని, వచ్చే ఏడాది మరింత ఎక్కువ శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేస్తామని డిఇఒ సాయిరాం తెలిపారు.


జి.జ్ఞానిక, (564/600)


మంత్రి లావణ్య (554/600)


పాలతల దీపిక (527/600)



బి.హరిత

అత్యాధునిక పద్ధతిలో విద్యాబోధన

శ్రీబాలాజీ విద్యామందిర్ కరస్పాండెంట్ కె.రామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురంసిటీ

విద్యార్థులను ఆకట్టుకొనేలా అత్యాధునిక పద్ధతిలో విద్యాబోధన అందిస్తున్నామని విద్యాసంస్థ నగర శివారులోని ఆలమూరు రోడ్డులో ఉన్న శ్రీబాలజీ విద్యామందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ అని కరస్పాండెంట్ కె.రామిరెడ్డి పేర్కొన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రంచంలో ఒక సక్సెస్ ఫుల్ విద్యార్థిగా నిలవాలంటే కేవలం పాఠ్యపుస్తకంలోని విజ్ఞాన సముపార్జన మాత్రమే సరిపోదు కాబట్టి వారిలో పోటీతత్వం, కమ్యూనికేషన్ స్కిల్స్, నాయకత్వ లక్షణాలు, సేవాభావం వంటి బహుళ నైపుణ్యాలను విద్యార్థి దశ నుంచే తమ పాఠశాలలో పెంపొందిస్తున్నామన్నారు. వీటితో పాటు వేదిక్ మ్యాథ్స్, అబాకస్ లాంటి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. నర్సరీ నుంచి యూకేజీ విద్యార్థులకు ఆట పాటలతో విద్యాబోధన అందిస్తున్నామన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం కల్పించామన్నారు. సుశిక్షితులైన ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యాబోధన చేయడం ద్వారా 2022–23 పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. ముఖ్యంగా జి.జ్ఞానదీపిక 564/600, ఎం.లావణ్య 554, పి.దీపిక 527 మార్కులు సాధించి పాఠశాల టాపర్స్‌గా నిలిచినట్లు తెలిపారు. అలాగే బి.హరిత 499, టి.రుద్రమనాయుడు 488, డి.జ్యోతిర్మయి 467, ఎస్.సుదర్శన్ 467 మార్కులు ఇలా ప్రతి విద్యార్థి అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం తరుపున ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు.


శ్రీబాలాజీ విద్యామందిర్‌లో చిల్డ్రన్స్ డే సంబరాలు


కె.రామిరెడ్డి, శ్రీబాలాజీ విద్యామందిర్ కరస్పాండెంట్



సంక్రాంతి సంబరాల్లో భాగంగా చిన్నారులపై భోగి పళ్లు పోస్తున్న తల్లిదండ్రులు

మెరుగైన విద్యను అందించడమే లక్ష్యం

మాస్టర్ మైండ్స్ స్కూల్ కరస్పాండెంట్ గౌసియాభాను

ప్రజాశక్తి-అనంతపురం

పేద ప్రజలు, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే తమ లక్ష్యమని నగరంలోని రాజీవ్ కాలనీలో ఉన్న శ్రీ మాస్టర్ మైండ్స్ పాఠశాల కరస్పాండెంట్ గౌసియాభాను స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడుతూ తమ కాలనీలో పేద వర్గాల కుటుంబాల పిల్లలు వస్తుంటారని, వారికి తక్కువ ఫీజుతోనే నాణ్యమైన విద్య అందించే లా చర్యలు చేపట్టామన్నారు. విద్యార్థులకు చదువు నుంచి ఒత్తిడి తగ్గించేలా క్రీడా పోటీలు, డ్యాన్స్ తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే పాఠశాలలో మ్యాథ్స్ డే, సంక్రాంతి సంబరాలు, చిల్డ్రన్స్ డే, తదితర దినోత్సవాలు నిర్వహిస్తామన్నారు. తమను ఇంతలా ఆదరిస్తున్న తల్లిదండ్రులు, విద్యార్థులు, కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.


కరస్పాండెంట్ వి.గౌసియాభాను

ప్రయివేట్ పాఠశాలలకు అభ్యున్నతికి "అపుస్మా" నిరంతర కృషి

జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి, కార్యదర్శి గాజుల చంద్ర

ప్రజాశక్తి-అనంతపురం

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ ఎయిడెడ్, ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అనంతపురం జాల్లా ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యం సంఘం(అపుస్మా) విశేష కృషి చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి, కార్యదర్శి గాజుల చంద్ర పేర్కొన్నారు. వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్పొరేట్ విద్యా సంస్థలను, ప్రయివేట్ విద్యా సంస్థలను కలిపి చూడడం వల్ల ఉన్నత చదువులు చదివి సేవాభావంతో మరింత మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రయివేటు విద్యాసంస్థల యాజమాన్యాలు అనేక ఇబ్బందులు పడుతున్నాచయన్నారు. ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రతి మూడేళ్లకు రెన్యూవల్ చేసు కోవాల్సి ఉండేది. ఈ విషయంపై చాలా ఏళ్లుగా (గత ప్రభుత్వం నుంచి) రాష్ట్ర శాఖతో కలిసి ప్రభు త్వాలకు పలుమార్లు విన్నవించాం.. అలాగే వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని, విద్యాశాఖ మంత్రి బొత్సా సత్యనారాయ ణను కలిసి ప్రయివేట్ పాఠశాలల రెన్యూవల్ గడువును మూడేళ్ల నుంచి పదేళ్లకు పెంచాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎవి రామ చంద్రారెడ్డితో కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పదించడమే గాకుంగా జీ.ఓ నెంబర్ 38 ప్రయి వేట్ పాఠశాలల రెన్యూవల్ గడువును మూడేళ్ల నుంచి 8 ఏళ్లకు పెంచుతూ ఉత్తర్వులు సైతం విడుదల చేసిందన్నారు. ఇది అపుస్మా సాధించిన గొప్ప విజయం అన్నారు. ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి, రాష్ట విద్యాశాఖ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఇక ప్రయివేట్ పాఠశాలలు అగ్నిమాపక శాఖ అనుమతుల్లోనూ అనేక సమస్యలు ఎదుర్కొంటుంటే వాటిపై జిల్లా, రాష్ట్ర శాఖను సంప్రదించి విన్న వించగా ప్రభుత్వం అందులో కూడా వెసులుబాటు కల్పించిందన్నారు. ప్రసుత్తం ప్రయివేట్ పాఠశాల కు ప్రభుత్వ పాఠ్యపుస్తకాల సరఫరాలో ఆలస్యం అవుతున్న విషయాన్ని కడప విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకెళ్లాం. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే ప్రయివేటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా అపుస్మా కృషి చేస్తునట్లు తెలిపారు.


కుసుమ పుల్లారెడ్డి


గాజుల చంద్ర


ఆర్‌జెడి ఎం.వెంకటకృష్ణారెడ్డికి పూలబొకే అందజేసి అభినందనలు తెలుపుతున్న అపుస్మా నాయకులు

నవత స్కూల్‌లో క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య

ప్రజాశక్తి-అనంతపురం

విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్య నందిస్తోంది నగరంలోని కక్కలపల్లిలో ఉన్న నవత స్కూల్.. నవత స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి ప్రజాశక్తితో మాట్లాడుతూ విద్యార్థులకు విద్య కన్నా మొదట క్రమశిక్షణ ముఖ్యమని, అది నేర్పిన తరువాతే విద్యను అందించాలనేది తన అభిమతమన్నారు. తమ స్కూల్‌కు గ్రామీణ ప్రాంత విద్యార్థులతో ఎక్కువ అనుబంధం ఉందని తెలిపారు. రైతుల పిల్లలకు ఫీజుతో నిమిత్తం లేకుండా విద్యను అందిస్తామన్నారు. విశాలమైన ఆట స్థలంలో క్రీడా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని దూరం చేస్తామన్నారు. ఎలాంటి కాలుష్యం సమస్య లేకుండా ఆహ్లాదకర వాతావరణంలో విద్యను అందిస్తామన్నారు. హాస్టల్ వసతితో పాటు నాన్ రెసిడెన్షియల్ సౌలభ్యం ఉందన్నారు. సులభతర పద్ధతిలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు చెప్పేలా చర్యలు తీసుకుంటామన్నారు. మరింత మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

నవత స్కూల్



కె.రంగారెడ్డి
కరస్పాండెంట్


వి.వినీల్‌కుమార్‌రెడ్డి
(579/600)


పి.అక్షయ
(542/600)


పి.జ్ఞానసుధ
(540/600)

కార్పొరేట్‌కు మిన్నగా...

శ్రీసాయి విద్యాసంస్థల రాణింపు

◆ ఫలితాలు ఏవైన జిల్లాలో అగ్రస్థానం శ్రీసాయి విద్యార్థులదే ◆ కరస్పాడెంట్ యు.మాధురీరాజేశ్వరరావు


శ్రీ సాయి విద్యాసంస్థల భవనం..

ప్రజాశక్తి-అనంతపురం

కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నేలా ఫలితాలు ఏవైన జిల్లాలో అగ్రస్థానంలో నిలిస్తూ శ్రీసాయి విద్యాసంస్థల విద్యార్థులు రాణిస్తున్నారు. శ్రీ సాయి విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి నెం: 1గా నిలుస్తున్నారని ఆ విద్యాసంస్థల కరస్పాండెంట్ యు.మాధురీ రాజేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజాశక్తి విద్యావికాసం ప్రత్యేక సంచిక సందర్భంగా ఆమె ప్రజాశక్తితో మాట్లాడారు. గ్రామీణ స్థాయి విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించాలన్న ఉద్దేశంతో శ్రీసాయి విద్యా సంస్థలను ప్రారంభించా మన్నారు. కేజీ నుంచి పీజీ వరకు అనంతపురం జిల్లా కేంద్రంలో విద్యా సంస్థలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులను అన్ని రంగాల్లో నిష్ణాతులను చేసే విధంగా విద్యాబోధన చేయడంతో ఇంజినీరింగ్, మెడిసిన్, ఐఐటి లాంటి ప్రవేశ పరీక్షల్లో తమ విద్యార్థులు సత్తా చాటుతున్నారని తెలిపారు.


కరస్పాండెంట్ యు.మాధురీ రాజేశ్వరరావు

ఇంటర్మీడియట్ విద్యా భోదనతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తునట్లు తెలిపారు. కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లా విద్యార్థులకు చదువు భారం కాకూడదన్న ఉద్దేశంతో కార్పొరేట్‌కు మిన్నగా విద్యాభోదన చేయడంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతను తమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నేర్పతున్నామని చెప్పారు.

2022-23 విద్యాసంవత్సరం ఇంటర్ ఫలితాల్లో సత్తా..

ప్రతి ఏడాది శ్రీసాయి విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధిస్తున్నారని మాధురీ రాజేశ్వరరావు తెలిపారు. గతానికి కొనసాగింపుగా 2022-23 ఇంటర్ ఫలితాల్లో కూడా సత్తా చాటారన్నారు. ఎంపిసి విభాగంలో పి.నిహారిక 470 మార్కులుకు గాను 458, ఎన్.హరిదీపిక 452, యు.చందన 451, కె.శ్వాతి 451మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారన్నారు. బైపీసీ విభాగంలో డి.అనిత 440 మార్కులుకు గాను 422, ఆర్.భావన 414, జి.నవిత 401, సిఈసిలో సి.సాయివర్షిత 500 మార్కులకు గాను 429, కె.వైష్ణవి 429 మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారని చెప్పారు.

2022-23 విద్యాసంవత్సరం సీనియర్ ఇంటర్ ఫలితాల్లో కూడా కార్పొరేట్ కళాశాలకు మిన్నగా ఫలితాలు సాధించారన్నారు. ఎంపిసిలో పి.వసుంధర 1000 మార్కులకు గాను 971, పి.ప్రవల్లిక 969, బి.అపర్ణ 967, కె.హర్షిత 966, మార్కులు సాధించి టాపర్స్‌గా నిలిచారని చెప్పారు. బైపీసీ విభాగంలో బి.జ్యోతి 1000 మార్కులకు గాను 962, కెఎం.ఉమాశ్రీ 961 మార్కులు సాధించి కళాశాల టాపర్స్‌గా నిలిచినట్లు తెలిపారు.



ప్రతిభక కనబరిచిన 2023 జూనియర్ ఇంటర్ విద్యార్థులు



ప్రతిభక కనబరిచిన 2023 సీనియర్ ఇంటర్ విద్యార్థులు

పోటీ ప్రపంచానికి ధీటుగా

బృహస్పతి విద్యానికేతన్‌లో విద్యాబోధన

◆ స్టార్ లీడ్ ఫౌండేషన్ కోర్సులతో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాభ్యాసం ◆ కరస్పాండెంట్ ఎస్.రవిశంకర్‌ప్రసాద్


బృహస్పతి విద్యానికేతన్ పాఠశాల

ప్రజాశక్తి-అనంతపురంసిటీ

విద్యార్థుల చక్కటి విద్య, వారి భవిష్యత్ కోసం ప్రముఖ స్టార్ ఫౌండేషన్ కోర్సులతో అంతర్జాతీయ ప్రమాణాలతో అనంతపురం నగరంలోని సంఘమేష్‌నగర్‌లోని శ్రీబృహస్పతి విద్యానికేతన్ విద్యాభోదన చేస్తున్నట్లు కరస్పాండెంట్ ఎస్.రవిశంకర్‌ప్రసాద్ తెలిపారు. ప్రజాశక్తి విద్యావికాసం ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. విద్యా రంగంలో ఉన్న సుదీర్ఘ అనుభవంతో తాము బృహస్పతి విద్యానికేతన్ హైస్కూల్‌ను నెలకొల్పామన్నారు. సాధారణంగా విద్యార్థులకు చదువు, పాఠశాల అంటే భయం ఉంటుందన్నారు. ఇలాంటి భయాందోళనలను పోగొట్టేలా బృహస్పతిలో విద్యా బోధన ఉంటుందని చెప్పారు. ఎల్‌కెజి, యుకెజి విద్యార్థులకు ఆట పాటలతో విద్యాబోధన ప్రారంభిస్తామన్నారు. తద్వారా వారిలో పాఠశాల అంటే భయంపోతుందన్నారు. విద్యార్థి దశనుంచే పోటీ ప్రపంచానికి ధీటుగా విద్యలో రాణించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులను రాబోయే శాస్త్రవేత్తలుగా మార్చేలా వారి శక్తిసామర్థ్యాలను పెంచుతున్నామన్నారు. ఇంజినీరింగ్ రంగంలో సుదీర్ఘకాలం అనుభవం ఉన్నందున తాము విద్యార్థులకు చక్కటి విద్యను అందించాలన్న ఉద్దేశంతో పాఠశాల రంగంలోకి అడుగుపెట్టామని చెప్పారు. విలువైన నాణ్యతాప్రమాణాలతో తమ విద్యా సంస్థలో పరిమిత విద్యార్థులు, సుదీర్ఘ అనుభవం ఉన్న ఉపాధ్యాయులు, ప్రణాళికాబద్ధమైన తరగతి గదులు, డిజిటల్ స్టడీ బోర్డులు, పుస్తకంతో పాటుగా ఫిజికల్, ఎమోషనల్ యాక్టివిటీస్ అందిస్తున్నట్లు చెప్పారు. చదువుతో పాటుగా ఆట పాటలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. ప్రీప్రైమరీ నుండి పదవతరగతి వరకు ప్రభుత్వ, పోటీ ప్రపంచానికి ధీటైన సిలబస్ అందిస్తున్నామన్నారు. చదువులో విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు ఫీల్డ్ ట్రిప్స్‌కు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు, వాణిజ్య వ్యాపారాలు, పలు రంగాలపై అవగాహన కోసం ప్రత్యక్షంగా విద్యార్థులను తీసుకెళ్లి వివరించే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు.


బృహస్పతి విద్యానికేతన్ కరస్పాండెంట్ ఎస్.రవిశంకర్ ప్రసాద్


తయారు చేసిన వివిధ నమూనాలతో బృహస్పతి విద్యానికేతన్ విద్యార్థులు

2022-23లో బృహస్పతి విద్యార్థుల సత్తా

2022-23 విద్యాసంవత్సరం పదవతరగతి ఫలితాల్లో బృహస్పతి విద్యానికేతన్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. 500 మార్కులు పైబడి ఏడుగురు విద్యార్థులు, 400కు పైగా నలుగురు, 300కు పైగా మార్కులను ఎనిమిది విద్యార్థులు సాధించారు. వీరిలో కె.గురుచరణ్ 600 మార్కులకు 556, టిఎస్.రాఫియా తస్లీమ్ 556, ఎం.జ్యోతిప్రకాష్ 553, టిడి.సాయివైష్ణవి 549, వై.సాయిమౌనిక 544, బి.భవానీ 529, ఎం.భావన 503 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచి పాఠశాల టాపర్స్‌గా నిలిచారని కరస్పాండెంట్ ఎస్.రవిశంకర ప్రసాద్ తెలిపారు. ఇంతటి మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు, అందుకు సహకరించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.







ఎడ్యుకేషన్ థెరపీ అవసరం

◆ విద్యార్థులకు ఉపయోగపడుతుంది..

◆ గణితం భయంపోవాలంటే ఎక్కువగా సాధన చేయాలి

◆ కోడింగ్ సిస్టమ్‌లో గణితం పాత్ర కీలకం

◆ జెఎన్‌టియు గణిత విభాగం ఆచార్యులు ఇ.కేశవరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

ప్రస్తుతం అన్ని రంగాల్లో కోడింగ్ సిస్టమ్ పెరగినందున గణితం ప్రాముఖ్యత పెరిగినందున, పాఠశాల స్థాయిలోనే దీనిపై పూర్తి స్థాయిలో పట్టుసాధిస్తే భవిష్యత్తుకు ఎంతో మేలు చేస్తుందని జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల సీనియర్ గణిత అచార్యులు ఇ.కేశవరెడ్డి పేర్కొన్నారు. ప్రజాశక్తి విద్యావికాసం ప్రత్యేక సంచిక సందర్భంగా వెల్లడించిన పలు విషయాలు ఆయన మాటాల్లోనే...సాంకేతికత పెరిగే కొద్దీ అన్ని మన చేతుల్లోనే ఉన్నాయనే భావన కలుగుతుంది. ఏదైనా ఇట్టే పరిష్కరించుకోవచ్చే భరోసా ఉంటుంది. ఇది విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరిలోనూ కన్పిస్తూ ఉంటుంది. ఇది ఒకరకంగా ఆలోచించే శక్తిని నశింపజేసి బద్దకాన్ని పెంచుతుంది. తద్వార కష్టపడే తత్వం తగ్గుతుంది. ఇది పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులకు పాఠశాల స్థాయి నుంచి ఎడ్యుకేషన్ థెరిపీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకు గణితం భయం వదలాంటే రోజూ తప్పని సరిగా గణితంలో చిన్నచిన్న లెక్కలను క్రమంతప్పకుండా చేయించాలి. దీని ద్వారా వారికి జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు



ఇ.కేశవరెడ్డి

క్లిష్టతరమైన సమస్యలను సులవుగా పరిష్కరించుకునే శక్తి వారిలో పెరుగుతుంది. గణితం అంటేనే విద్యార్థులు భయందోళనకు గురవుతారు. దాన్ని ఉపాధ్యాయులు మాన్పించేందకు రోజువారీగా ఇతర పాఠ్యాంశాలు లాగానే గణితం సబ్జెక్టను భోదించాలి. విద్యార్థులతో రోజు చిన్న లెక్కలను చేయిస్తూ సాధన చేయించాలి. తద్వారా వారికి గణితంపై అసక్తి పెరుగుతుంది. పదవ తరగతిలో ఎక్కువ మంది విద్యార్థులు గణితంలో తప్పడానికి కారణం వారికి ప్రాక్టీస్ లేకపోవడం అనే చెప్పాలి. పదవ తరగతి తరువాత ఇంటర్మీడియట్‌లో బైపీసీ, ఎంపిసి గ్రూపులు తీసుకునే వారు ఖచ్చితంగా గణితంలో పట్టుఉంటేనే తీసుకోవాలి. అలా కాకుండా స్నేహితులు తీసుకున్నారని ఆ గ్రూపుల్లో చేరితే భవిష్యత్తులో ఇబ్బందులు పడకతప్పదు. అందులోనూ ఎంపిసి తీసుకునే విద్యార్థులకు అప్లికేషన్ ఓరియంటేషన్ ఉండాలి. ఇంజినీరింగ్, ఫార్మసీ, మెడిషన్‌లో గణితం కీలకంగా ఉంటుంది. ఇందులో ప్రావీణ్యం కోసం బ్రిడ్జి కోర్సులు ద్వారా గణితంలో ప్రావీణ్యం పెంచుకోవాలి.

సాంకేతికత పెరిగే కొద్దీ మనిషిలో బద్దకం పెరిగి ఆలోచనా శక్తి మందగిస్తోంది. దీని వల్ల కష్టపడే తత్వం తగ్గుతుంది. అందుకోసం ఎడ్యుకేషన్ థెరిపీ పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు ఇవ్వాలి. ప్రస్తుతం సాఫ్ట్‌వేర్ రంగంలో ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉన్నాయి. ఇందులో కూడా కోడింగ్ సిస్టమ్ ఉన్నందున గణితం కీలకం, రోబో టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెల్‌జెన్సీ, బయెటెక్నాలజీ అభివృద్ధి జరుగుతోంది. వీటిలో గణితం కీలకం కానుంది. కావున విద్యార్థులు గణితంను శరీరంలోకి రక్తం ఎలా అయితే ఎక్కించుకుంటామో అదేవిధంగా గణితంను ఎక్కించు కోవాలి. ముంబయి, పాట్నా ఐఐటి కోచింగ్ సుప్రీమ్‌గా పేరు గాంచిన ఆనంద్ లాంటి వారు విద్యార్థులకు తెల్లవారు జామున గణితం సబ్జెక్టను బోధిస్తారు. ఉదయంపూట విద్యార్థుల మెదడు చురుగ్గా ఉంటుంది. ఆ సమయంలో బోధిస్తే వారికి పాఠాలు ఇట్టే అర్థం అవుతాయి. ఐఐటి లాంటి విద్యలో గణితంలో రాణించాలనే కసి ఉన్న విద్యార్థులు మరింత ఎక్కువ సాధన చేసి విజయం చేరుకోవాలి. ఏదైనా ముందు కష్టంగానే ఉంటుంది. క్రమంతప్పకుండా సాధన చేస్తే అందులో విజయం సాధించడం పెద్ద కష్టం కాదు.



బోధనలో విభిన్నం....ఫలితాల్లో అజేయం..!

ఉమ్మడిజిల్లాలో ప్రముఖ విద్యా సంస్థగా గుడ్‌చిల్డ్రన్ హైస్కూల్ గుర్తింపు

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే గుడ్ చిల్డ్రన్ విద్యాసంస్థల లక్ష్యం

కరస్పాండెంట్ గాజుల చంద్ర

ప్రజాశక్తి-అనంతపురం

విద్యా బోధనలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పోటీ ప్రపంచానికి దీటుగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధించే విధంగా అధునాతన విద్యా ప్రమాణాలు అమలు చేస్తోంది అనంతపురం నగరంలోని గుడ్ చిల్ట్రన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1990లో మారుతీ నగర్‌లో ప్రారంభం అయిన గుడ్‌చిల్డ్రన్ ప్రారంభించిన విద్యాసంస్థ నేడు ఆలమూరు రోడ్డులో విద్యార్థులు తల్లితండ్రులు కోరిక మేరకు మరొక బ్రాంచ్ సైతం ప్రారంభించి కార్పోరేట్ విద్యాసంస్థలకు దీటుగా ఫలితాల్లో విద్యారంగంలో సరికొత్త విజయం సాధించింది. ఇందుకు సంభదించిన విజయాలు కరస్పాండెంట్ గాజుల చంద్ర మాటల్లోనే తెలుసుకుందాం..

అనంతపురం లాంటి కరువు ప్రాంతంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అదించాలన్న సంకల్పంతో గుడ్‌చిల్డ్రన్ విద్యాసంస్థను 1990లో నగరంలోని స్థానిక మారుతీనగర్‌లో ప్రారంభించారు. పోటీ ప్రపంచానికి దీటుగా తమ పిల్లలను చదివించాలనేది తల్లిదండ్రుల కల. తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేసే బాధ్యత తమపై ఉంది. అందుకు అనుగుణంగా విద్యాబోధన, పాఠశాలలో మౌలిక సదుపాయాలు కార్పొరేట్ కంటే తాము మెరుగ్గా అందిస్తున్నాం. సువిశాల, అహ్లాదకర వాతవరణంలో పాఠశాలను ఏర్పాటు చేశాం. ఇక విద్యలో పోటీ ప్రపంచానికి దీటుగా ఐఐటి, జెఈఈ, నీట్ లాంటి విద్యలో రాణించేలా ఫౌండేషన్ విద్యను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థగా గుడ్‌చిల్డ్రన్ విద్యాసంస్థను తీర్చిదిద్దాం. విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక, సామాజిక, క్రీడా తదితర విభిన్న రంగాల్లో రాణించేలా ప్రణాళికలు రూపొందించి వారి సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా గుడ్‌చిల్డ్రన్ హైస్కూల్ నిర్వహిస్తున్నాం. సువిశాలమైన ఆట స్థలం, అధునాతన మౌలిక సదుపాయాలతో కూడిన విద్యా బోధన చేయడం జరుగుతోంది. అందులో భాగంగానే ఉమ్మడి జిల్లాలో ప్రముఖ విద్యా సంస్థగా గుర్తింపు పొందాం.



కరస్పాండెంట్ గాజుల చంద దంపతులు



జి.పవన్‌కుమార్... ప్రిన్సిపాల్

2022-23లో అత్యుత్తమ ఫలితాలు

2022-23 విద్యా సంవత్సరంలో తమ విద్యార్థులు పదోతరగతి పరీక్షల ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. జి.జస్వత్‌రెడ్డి 600 మార్కులకు గాను 586 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచాడు. ఎం.మానస 584, వై.అఫ్రిన్ భాను583, ఎం.అమీష్ సత్యశర్మ 582, ఎం.హరిప్రసాద్ 582, ఎం.హరీష్ 581, జి.ప్రియంవద 580, కె.సుప్రియ 579, ఎం.మధన్ 578, ఇ.అభిషేక్‌గౌడ్ 577, నందిని 576, ఎస్‌ఎమ్‌డి.ఆషిఫ్‌హక్ 576, బి.జశ్వంత్‌కుమార్ 575, డి.అమృతకళ్యాణి 573 మార్కులు సాధించారు. 42 మంది విద్యార్థులు 550 పైబడి మార్కులు సాధించారు. పాఠశాల స్థాయిలోనే ఐఐటి, జెఈఈ, నీట్ లాంటి ప్రత్యేక తరగతులను గుడ్‌చిల్డ్రన్‌లో అందిస్తున్నారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు చాలా మంది సాఫ్ట్‌వేర్ ఇంజినీర్స్‌గా మల్టీ నేషనల్ కంపెనీల్లో రాణిస్తున్నారు.



సంక్రాంతి సంబరాల్లో పాఠశాల ఆవరణంలో ముగ్గులు వేస్తున్న గుడ్‌చిల్డ్రన్ విద్యార్థులు

సామాజిక బాధ్యత...క్రీడల్లో గుడ్ చిల్డ్రన్ విద్యార్థులు

విద్యార్థులకు ఎన్‌సిసి, ప్రత్యేక క్రీడా సదుపాయం కలిగిన ఏకైక పాఠశాల గుడ్‌చిల్డ్రన్ ఒక్కటే. విద్యార్థుల మనోవికాసం, నృత్య శిక్షణ, సంగీత శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి వారిలోని ప్రతిభా పాటవాలను మరింత మెరుగు పరుస్తున్నారు. జూడో, బాక్సింగ్, లాంగ్‌జంప్, హకీ లాంటి క్రీడల్లో ఈ పాఠశాల విద్యార్థులు 14 మంది రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించారు. గత 33 సంవత్సరాలుగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ స్వీయ పర్యవేక్షణలో విద్యార్థులు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నారు. విద్యారంగంలో 35 సంవత్సరాలకుపైగా తనకున్న విశేష అనుభవాన్ని జోడించి పాఠశాల డైరెక్టర్ శశికళ పర్యవేక్షణలో, ప్రిన్సిపాల్ జిసి.పవన్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ సాయి సాగర్, ఎన్‌సిసి కేర్‌టేకర్ ఆఫీసర్ జి.జ్యోతి, పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జిపి.కళ్యాణిల పర్యవేక్షణలో గుడ్ చిల్డ్రన్ విద్యార్థులను ముందుకు తీసుకెళ్తున్నట్లు కరస్పాండెంట్ గాజుల చంద్ర తెలిపారు.



2022-23లో పది ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ చాటిన గుడ్‌చిల్డ్రన్ విద్యార్థులు



పతకాలు సాధించిన విద్యార్థులతో గుడ్‌చిల్డ్రన్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు



మాజీ జెడి లక్ష్మీనారాయణతో గుడ్‌చిల్డ్రన్ ఎన్‌సిసి విద్యార్థులు


కార్పోరేట్ కళాశాలలను మించి ఫలితాలను సాధించి జిల్లాలో అగ్రగామిగా నిలిచిన విద్యాసంస్థలు...
" గెలుపే లక్ష్యం... ఫలితాలే మా నినాదం "
శ్రీ సాయి విద్యా సంస్థలు అనంతపురం
2023 జూనియర్ ఇంటర్
MPC 458/470 P.NIHARIKA Ht. No. 2311129068
MPC 452/470 N.HARI DEEPIKA Ht. No. 2311121749
MPC 451/470 U.CHANDANA Ht. No. 2311118061
MPC 451/470 K.SWATHI Ht. No. 2311119806
MPC 448/470 B. LAKSHMI Ht. No. 2311113802
MPC 445/470 M. PRATHIMA Ht. No. 2311113817
MPC 444/470 U.DEEPIKA Ht. No. 2311119455
MPC 443/470 G. SAI CHETHANA PRIYA Ht. No. 2311111504
MPC 440/470 S.RESHMA Ht. No. 2311119056
BiPC 422/440 D. ANITHA Ht. No. 2311121539
BiPC 414/440 R. BHAVANA Ht. No. 2311114155
BiPC 401/440 G.NAVITHA Ht. No. 2311119303
CEC 429/500 C.SAI VARSHINI Ht. No. 2311118379
CEC 429/500 K.VYSHNAVI Ht. No. 2311128946
శ్రీ సాయి డిగ్రీకాలేజ్ (డేస్కాలర్స్)
కమలానగర్, అనంతపురము, ఫోన్ : 08554-240312,
సెల్ : 8106684792
శ్రీ సాయి బాలికల రెసిడెన్షియల్ కళాశాల
తారకనాథ్ కాలనీ, ఇంజనీరింగ్ కాలేజ్ రోడ్, అనంతపురము.
ఫోన్: 08554-272002, 273359, 272226
సెల్: 9440255091, 9493363860, 8074188928
శ్రీ సాయి యశ్వంత్ బాలుర జూనియర్ కళాశాల
శ్రీ సాయియశ్వంత్
బాలుర జూనియర్ కళాశాల
LIC కాలనీ, ఇంజనీరింగ్ కాలేజి రోడ్డు, అనంతపురము.
సెల్: 9440411859, 8639853669
2023 సీనియర్ ఇంటర్
Groups Offered
M.P.C., Bi.P.C.,
M.E.C., C.E.C.,
English & Telugu
Medium
MPC 971/1000 P.VASUNDHARA Ht. No. 2311221055
MPC 969/1000 D.PRAVALLIKA Ht. No. 2311211571
MPC 967/1000 B.APARNA Ht. No. 2311210023
MPC 966/1000 K. HARSHITHA Ht. No. 2311210211
MPC 958/1000 L.SRI DIVYA Ht. No. 2311218015
MPC 957/1000 G.KEERTHANA Ht. No. 2311210491
MPC 954/1000 B VARSHITHA Ht. No. 2311218158
MPC 953/1000 V.USHA RANI Ht. No. 2311211022
MPC 949/1000 M BHANU PRASAD Ht. No. 2311213458
BiPC 962/1000 B JYOTHI Ht. No. 2311211879
BiPC 961/1000 K.M.UMASREE Ht. No. 2311210877
BiPC 939/1000 B. ANUSHA Ht. No. 2311217061
BiPC 935/1000 C.SAILAJA Ht. No. 2311210172
BiPC 921/1000 B.SIREESHA Ht. No. 2311228094
CEC 888/1000 B.KUSUMA Ht. No. 2311220902
CEC 881/1000 M.SAI TEJA REDDY Ht. No. 2311211288
CEC 829/1000 P.SREELATHA Ht. No. 2311213537
శ్రీ సాయి లిటిల్‌ఫ్లవర్ డిగ్రీ కాలేజి
టకాయ్ టవర్స్, రైల్వేఫిడర్ రోడ్డు, అనంతపురము,
సెల్ : 8106684792, 94903 59892
ఎల్లప్పుడు తిరుగులేని రికార్డును సాధించిన విద్యా సంస్థ......
శ్రీ సాయి హైస్కూల్
రెసిడెన్షియల్ & నాన్ రెసిడెన్షియల్
శారదనగర్, 4వ క్రాస్, ఇంజనీరింగ్ కాలేజి రోడ్డు, అనంతపురము.
సెల్ : 9490359892, 9441669623
మా పై నమ్మకంతో చేరండి... మీరు ఆశించిన ఫలితాలను పొందండి...
కీ.శే|| ప్రొఫెసర్ యు.రాజేశ్వరరావు
Dept.of Mathematics, S.K.University
ఫౌండర్
శ్రీ సాయి విద్యా సంస్థలు
అనంతపురము
యు.మాధురీ రాజేశ్వరరావు
సెక్రటరీ & కరస్పాండెంట్
శ్రీ సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ,
అనంతపురం
సెల్:9490359892
శ్రీ సాయి ఉమెన్ డిగ్రీ కాలేజ్ (రెసిడెన్షియల్)
క్రాంతి హాస్పెట్ పైన, ఆర్.టి.సి.బస్టాండ్ ప్రక్కన,
అనంతపురము, ఫోన్ : 08554-240312,
సెల్ :8106684792,9989981479


విలువలకు పట్టం... నాణ్యతలో నిత్యం... విద్యలో విభిన్నం... గుడ్ చిల్డ్రన్ అద్భుత సృష్టి
GOOD CHILDREN E.M. HIGH SCHOOL
IIT- JEE & NEET FOUNDATION CAMPUS
Maruthi Nagar, ANANTAPURAMU. PH: 08554-222583. Cell : 9440285583, 9494931292
GOOD CHILDREN SCHOOL
Striving for excellence...
S.S.C 2022-23 పరీక్ష ఫలితాలలో GOOD CHILDREN విద్యార్థుల ప్రభంజనం
G.JASHWANTH REDDY 586/600
M. MANASA 584/600
Y. AFREEN BANU 583/600
M. AMISH SATYA SHARMA 582/600
M. HARI PRASAD 582/600
M. HARISH 581/600
G. PRIYAM VADA 580/600
K. SUPRIYA 579/600
M . MADHAN 578/600
E. ABHISHEK GOWD 577/600
B. NANDINI 576/600
S. MD. ASHFAQ 576/600
V. JASHWANTH KUMAR 575/600
D. AMRUTHA KALYANI 573/600
K. NAVYA SREE 572/600
S. SRAVYA 572/600
V. SRUJANA SREE 572/600
P. PRANEETH CHOWDARY 571/600
G. BABA FARVEJ 570/600
K. RUPIKA 570/600
S. SAMUEL ABHISHEK 568/600
Y . GANESH KUMAR 566/600
N. RAJESHWARI 566/600
B. DEEPIKA 562/600
K. SRUTHI 560/600
K. SATYA GANESH 558/600
S. PAVAN KALYAN 556/600
S. SHAKEER 554/600
S. VISHNU CHARAN 554/600
D. GOPI CHAND 552/600
N. PREETHI CHOWDARY 551/600
M. KARTHIK KUMAR 546/600
M. SIDDARTHA 542/600
S. AFRAH NAHEED 542/600
K. ABHIRAM 539/600
S. SANIA 539/600
A. GANGA VIGNESHWARI 536/600
Y. MADHUSUDHAN REDDY 535/600
K. SAI CHARAN 534/600
K. DIVYA SREE 528/600
B. MOKSHAGNA TEJASH REDDY 527/600
M.V. UDAYA SURYA 527/600
Y. LAHARI 526/600
T. HAMSINI 521/600
S. ALIYA AFREEN 514/600
G.INDRA 511/600
D. KISHORE 510/600
Y. BHARATH KUMAR 510/600
P. NEETHU CHOWHAN 509/600
R. TANOJ KUMAR 509/600
R. DEEPIKA 507/600
S.MD. SAHIL 504/600
M. GIRINATH 502/600
D. HARSHAVARDHAN 501/600
N. DHANUSH 501/600
V. POORNA PRAJWAL 501/600
జి.సి. పవన్‌కుమార్
ప్రిన్సిపల్
బస్సు సౌకర్యం కలదు
అడ్మిషన్లు పరిమితం
100 % RESULT
శ్రీ జి.చంద్ర
కరస్పాండెంట్.
Congratulation to All Our Successful Students From the Management & Teachers.
NCC for Girls & Boys is available here







కార్పొరేట్‌కు ధీటుగా 'మహాత్మా'లో విద్యాబోధన

కరస్పాడెంట్ వి.షాజహన్, ప్రిన్సిపల్ ఎమ్.బసవరాజు

ప్రజాశక్తి-ఉనవకొండ

గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు డిగ్రీ, పీజీ విద్యను కార్పొరేట్‌కు దీటుగా అందిస్తూ ఉరవకొండ మహత్మా డిగ్రీ అండ్ పీజీ కళాశాల ముందుకు సాగుతోందని ఆ విద్యాససంస్థల కరస్పాండెంట్ వి.షాజహాన్, ప్రిన్సిపాల్ ఎం.బసవరాజు తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని విద్యార్థులకు వారి సొంత ఇంటికి సమీపంలోనే కార్పొరేట్‌కు ధీటైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో 2008 సంవత్సరంలో ఉరవకొండ పట్టణంలో ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ కళాశాలను స్థాపించినట్లు చెప్పారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థులు అనేక మంది ప్రభుత్వ, ప్రముఖ సాఫ్ట్‌వేర్, ప్రయివేట్ రంగాల్లో ఉపాధి అవకాశాలు పొందారన్నారు. మహాత్మ విద్యాసంస్థలను వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక భాద్యతగా భావించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు యుకేజి నుంచి పీజీ వరకు విద్యాబోధన అందిస్తున్నట్లు చెప్పారు. తమ విద్యాసంస్థల్లో పని చేసే ప్రతి అధ్యాపకుడు బోధనలో అపార అనుభం ఉన్న వారే అన్నారు. వారు కూడా తమ విద్యాసంస్థలు ఆశయాలు, విద్యార్థుల తల్లితండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యాబోధన చేసి విద్యార్థుల భవితకు భాటలు వేస్తున్నట్లు తెలిపారు.విద్యతో పాటు అనేక సేవా కార్యక్రమాలు మహత్మ విద్యాసంస్థల విద్యార్థులు ద్వారా చేయించి వారిలో సామాజిక సృహను పెంచుతున్నట్లు చెప్పారు.


మహాత్మా డిగ్రీ, పీజీ కళాశాల


వి.షాజహాన్


బసవరాజు











